www.prajavinikidi.com

RNI.No :TELTEL/2023/85745

# ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం

తెలుగు దినపత్రిక

**విలేకరులు కావలెను**

తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న

ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం తెలుగు దినపత్రిక

తెలుగు దినపత్రిక నందు పనిచేయుటకు

జర్నలిజంపై ఆసక్తి కలిగిన విలేఖరులు కావలెను

ఆసక్తి గలవారు సంప్రదించండి

8978701613,70306545

సంపుటి - 2 సంచిక -238 ఆదివారం 10 నవంబర్ 2024 ఎడిటర్ : మారేపల్లి అశోక్ పేజీలు -6 వెల - 3/-

Published From Hyderabad : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts

### ఆరు గ్యారంటీల అమలుపై

# మోదీ చెప్పేవన్నీ అబద్ధాలే

**ముంబయిలో ఎన్నికల ప్రచారంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి**

**తెలంగాణలో రుణమాఫీ చేశాం..**

**50 వేల ఉద్యోగాలిచ్చాంశిందే, అజిత్‌పవార్ పార్టీల నేతలొస్తే వివరాలిస్తాం మీడియాతో సీఎం రేవంత్**

**మహారాష్ట్రలో భాజపాను ఓడించాలని పిలుపు**

ముంబయి ప్రజావినికిడి: మహారాష్ట్ర ఎన్నికల ప్రచారంలో భాజపా నేతలు తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వంపై అసత్యాలు ప్రచారం చేస్తున్నారని, ప్రధాని మోదీ కూడా మా రాష్ట్రంలో గ్యారంటీలు అమలు కావడం లేదని అబద్ధాలు చెప్పడం మొదలుపెట్టారని సీఎం రేవంత్‌రెడ్డి ఆక్షేపించారు. మోదీ అబద్ధాలు చెప్పడం మానుకోకపోతే తాము నిజాలు చెబుతూనే ఉంటామన్నారు. మహారాష్ట్ర ప్రజలకు ఆరు గ్యారంటీల అమలుపై నిజాలు చెప్పడానికే తాను ముంబయికి వచ్చినట్లు స్పష్టం చేశారు. మహారాష్ట్ర ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం హిమాచల్‌ప్రదేశ్ సీఎం సుఖ్వీందర్‌సింగ్ సుఖు, కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్, ఏఐసీసీ నేతలతో కలసి రేవంత్‌రెడ్డి ముంబయిలోని పీసీసీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. భాజపాను మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో ఓడించాలని ప్రజలకు



పిలుపునిచ్చారు. "తెలంగాణలో రైతులకు రూ.2 లక్షల పంట రుణాల మాఫీ చేస్తామని మాట ఇచ్చాం. ఇచ్చిన మాట ప్రకారం 25 రోజుల్లో 22,22,067 మంది రైతులకు రూ.17,869 కోట్లు రుణమాఫీ చేశాం. ఎవరికైనా ఈ రైతుల వివరాలు కావాలంటే ఇవ్వడానికి మేం సిద్ధంగా ఉన్నాం.

మిగతాది 2లో...



## హుజూరాబాద్‌లో కౌశిక్‌రెడ్డి

# ఆందోళన ఉద్రిక్తం

**దళితబంధు లబ్ధిదారులు.. పోలీసుల మధ్య తోపులాట**

**అదుపులోకి తీసుకొని తరలిస్తుండగా కౌశిక్‌రెడ్డికి తీవ్ర అస్వస్థత**

**హుటాహుటిన ఆసుపత్రికి తరలింపు**

హుజూరాబాద నవంబర్ 9 ప్రజావినికిడి:

దళితబంధు లబ్ధిదారులతో కలిసి ఆందోళన చేస్తున్న ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డిని పోలీసులు అదుపులోకి తీసుకొని తరలిస్తుండగా ఆయన తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది కలగడంతోపాటు మోచేయికి వాపు రావడంతో హుటాహుటిన ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. దళితబంధు రెండో విడత నిధులు రాని హుజూరాబాద్ నియోజకవర్గ లబ్ధిదారులు తిరిగి దరఖాస్తులు ఇవ్వాలని ఈ నెల 6న ఎమ్మెల్యే విలేకరుల సమావేశంలో పిలుపునిచ్చారు. మిగతాది 2లో...

## తెలుగు రాష్ట్రాల మధ్య

# మరోసారి జల వివాదం




మరోసారి తెలుగు రాష్ట్రాల మధ్య జలవివాదం రేగింది. సాగర్ కెనాల్ రీడింగ్ కోసం తెలంగాణ సిబ్బంది నాగార్జున సాగర్ డ్యాం వద్దకు వెళ్లగా.. అక్కడి ఏపీ సిబ్బంది వారిని అడ్డుకోవడమే కాకుండా.. 'తెలంగాణ వారికి మీకు ఇక్కడేం పని?' అంటూ వారిని అక్కడి నుంచి పంపించేందుకు ప్రయత్నించినట్లు తెలుస్తోంది.

## ఏం కోల్పోయారో ప్రజలకు

# అర్థమవుతోంది

**మాజీ సీఎం కేసీఆర్**

- మళ్లీ మన ప్రభుత్వమే వస్తుందని ప్రజలు చెబుతున్నారు
- సమాజాన్ని నిలబెట్టి, నిర్మాణం చేయాలి.. కూలగొడతామని పిచ్చిపిచ్చిగా మాట్లాడుతున్నారు
- ప్రజలను కాపాడాల్సిన పాలకులే భయభ్రాంతులకు గురి చేస్తారా?
- తిట్టడం మాకు కూడా వచ్చు
- ఇవాళ మొదలుపెడితే రేపటి వరకు తిడతా
- అరెస్టులకు, కేసులకు భయపడేదిలేదు
- బిఆర్ఎస్ నాయకులు హైరానా పడొద్దు
- ప్రజలు బాధ్యత ఇస్తే.. చిత్తశుద్ధితో సేవ చేయాలి
- కాంగ్రెస్ ప్రభుత్వంపై విరుచుపడిన బిఆర్ఎస్ అధినేత కెసిఆర్

హైదరాబాద్, నవంబర్ 9 ప్రజావినికిడి:

కొడకండ్ల (పాలకుర్తి) : రాష్ట్రంలో కొత్త ప్రభుత్వం వచ్చి 11 నెలలు గడిచిపోయాయని, ప్రజలకు తామేం కోల్పోయామో అర్థం అవుతోందని మాజీ సీఎం కేసీఆర్ అన్నారు. భారాస శ్రేణులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, కష్టపడి



పనిచేస్తే వచ్చే ఎన్నికల్లో పార్టీ అధికారంలోకి వస్తుందన్నారు. ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ ఛైర్మన్, సినీ నిర్మాత పారుపాటి శ్రీనివాస్‌రెడ్డి శనివారం కేసీఆర్ సమక్షంలో భారాసలో చేరారు. మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ఆధ్వర్యంలో వచ్చిన ఆయనకు కండువా కప్పి కేసీఆర్ పార్టీలోకి ఆహ్వానించారు. ఎర్రవల్లిలోని వ్యవసాయ క్షేత్రంలో జరిగిన ఈ కార్యక్రమానికి

మిగతాది 2లో...

# డిసెంబర్ 9లోపు రుణమాఫీ




- రూ.3వేల కోట్లతో పంటల బీమా
- ఆప్కోను పునరుద్ధరించి చేనేతకు చేయూత :మంత్రి తుమ్మల

## నవంబర్ 14 నుంచి డిసెంబర్ 9 వరకు

# ప్రజా విజయోత్సవాలు

**: డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క**

**ప్రజా విజయోత్సవాలపై భట్టి విక్రమార్క అధ్యక్షతన కేబినెట్ సబ్ కమిటీ సమావేశం**

**విధివిధానాల రూపకల్పనకు సమావేశం**



హైదరాబాద్, నవంబర్ 9 ప్రజావినికిడి: :కాంగ్రె స్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది పూ ర్తి చేసుకోబోతున్న నేపథ్యంలో ప్రజా విజయోత్సవాలను నిర్వహించేందుకు సర్కారు సిద్ధమవుతోంది. ఈ నెల 14 నుంచి డిసెంబర్ 9వ తేదీ వరకు 26 రోజుల పాటు రాష్ట్ర వ్యాప్తంగా ఉ త్సవాలు నిర్వహించనున్నట్లు ఉప ము ఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమా ర్క తెలిపారు. ఉత్సవాల నిర్వహణపై ఏర్పాటు చేసిన క్యాబినెట్ సబ్ కమిటీ సమావేశం ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అ ధ్యక్షతన శనివారం సచివాలయంలో జ రిగింది. ఈ సమావేశంలో మంత్రి పొ న్నం ప్రభాకర్, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు కే కేశవరావు, వేం నరేందర్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, రాష్ట్ర సాహిత్య అకాడమీ చైర్ పర్సన్ అలేఖ్య పుంజాల, ప్రజా కవి జయరాజ్, ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కా ర్యదర్శి జయేష్ రంజన్, ముఖ్య కార్యదర్శులు రవి గుప్తా, క్రిస్టినా జోంగ్తు, ఎం శ్రీధర్, కార్యదర్శి దాసరి హరిచందన, లోకేశ్ కుమార్ తదితరులు పాల్గొన్నా రు.

# కెసిఆర్ పేరు ఎవరూ చెరిపేయలేరు

**సిఎం రేవంత్‌పై తీవ్రస్థాయిలో విరుచుకుపడిన బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్**

**తెలంగాణను సగర్వంగా తలెత్తుకునేలా చేసిన కెసిఆర్**

**రాష్ట్రానికే గర్వకారణమనిస్పష్టీకరణ**

2లో.



ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక



# హుజూరాబాద్‌లో కౌశిక్‌రెడ్డి ఆందోళన ఉద్రిక్తం

(మొదటి పేజీ తరువాయి)



శనివారం వారంతా హుజూరాబాద్‌లోని కౌశిక్‌రెడ్డి నివాసానికి చేరుకొన్నారు. ఆయన వారితో కలిసి ర్యాలీగా బయల్దేరుతుండగా పోలీసులు అడ్డుకున్నారు. అయినా వారిని పక్కకు నెట్టి అంబేద్కర్ విగ్రహం వద్దకు చేరుకుని పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కరీంనగర్-వరంగల్ జాతీయ రహదారిపై బైఠాయించారు. ఈ క్రమంలో కౌశిక్‌రెడ్డిని పోలీసులు అదుపులోకి తీసుకునేందుకు ప్రయత్నించడంతో తోపులాట చోటు చేసుకుంది.ఓ మహిళ కిందపడి తలకు గాయమవడంతో ఆసుపత్రికి తరలించారు. అనంతరం ఎమ్మెల్యేను అదుపులోకి తీసుకొని ఏసీపీ కార్యాలయానికి తరలిస్తుండగా.. ఆయనకు శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది తలెత్తడంతోపాటు కుడి మోచేయి వద్ద వాపు రావడంతో వెంటనే ఏరియా ఆసుపత్రికి తీసుకెళ్లారు. లబ్ధిదారులు రోడ్డుపైనే ఆందోళన కొనసాగించారు.పోలీసులు వారిని అదుపులోకి తీసుకొని ఠాణాకు తరలించారు. కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ ఏరియా ఆసుపత్రికి చేరుకొని కౌశిక్‌రెడ్డిని పరామర్శించారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ.. ఎమ్మెల్యే, దళితులపై దాడి చేసిన వారిపై విచారణ జరిపి శిక్షించాలన్నారు.కౌశిక్‌రెడ్డి మాట్లాడుతూ.. దళితబంధు లబ్ధిదారులకు రెండో విడత నిధులు ఇవ్వాలని అడిగితే పోలీసులు దాడికి దిగారని తెలిపారు. తనతోపాటు గాయపడ్డవారికి హైదరాబాద్‌లో మెరుగైన వైద్యం అందిస్తామని చెప్పారు. నాలుగేళ్ల తర్వాత వచ్చేది భారాస ప్రభుత్వమేనని, దాడులకు పాల్పడ్డ పోలీసుల ఉద్యోగాలు అప్పుడు ఊడగొట్టక తప్పదని పేర్కొన్నారు. అనంతరం కౌశిక్‌రెడ్డిని కమలాకర్ కరీంనగర్‌లోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తీసుకెళ్లారు. భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ఫోన్‌లో కౌశిక్‌రెడ్డితో మాట్లాడారు. ఆయన సూచన మేరకు మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్‌కు వెళ్లారు.

## ఏం కోల్పోయారో ప్రజలకు అర్థమవుతోంది

(మొదటి పేజీ తరువాయి)

పాలకుర్తి నియోజకవర్గ భారాస నాయకులు, కార్యకర్తలు హాజరయ్యారు. ఈ సందర్భంగా కేసీఆర్ మాట్లాడుతూ ప్రజలకు ఇచ్చిన హామీలతో పోలిస్తే అమలుచేసినవి 9 రెట్లు అధికమని, ప్రజలు అడగని పథకాలనూ అమలుచేసి చూపించామన్నారు. 'రాష్ట్రంలో కొత్త ప్రభుత్వం వచ్చి 11 నెలలైంది. అప్పుడే తామేం కోల్పోయారో జనాలకు అర్థమైంది. మళ్లీ భారాస ప్రభుత్వమే అధికారంలోకి వస్తుందని అన్ని జిల్లాల్లో ప్రజలు చెబుతున్నారు. అందరూ కష్టపడి పనిచేయాలి' అని కేసీఆర్ పేర్కొన్నారు. రాష్ట్రంలో కొత్తప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరును ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. 'ప్రభుత్వం అంటే అందరినీ కాపాడాలి..నిర్మాణాత్మకంగా పనిచేయాలి. పది మందికీ లాభం చేయాలి.. ప్రస్తుతం ప్రభుత్వంలో ఉన్నవాళ్లు ఎలా మాట్లాడుతున్నారో మీరు చూస్తున్నారు' అని కేసీఆర్ పార్టీ నాయకులు, కార్యకర్తలను ఉద్దేశించి అన్నారు. కాంగ్రెస్‌లో ఉన్న పారుపాటి శ్రీనివాస్‌రెడ్డి తన అనుచరులతో కలిసి భారాస తీర్థం పుచ్చుకున్నారు.

జనగామ జిల్లా పాలకుర్తి పోలీస్‌స్టేషన్‌లో ఇటీవల ఆత్మహత్యకు పాల్పడిన గిరిజన యువకుడు లకావత్ శ్రీనివాస్ కుటుంబానికి కేసీఆర్ రూ.3 లక్షల ఆర్థిక సాయం అందజేశారు. శ్రీనివాస్ కుటుంబానికి ప్రభుత్వం న్యాయం చేయకపోతే త్వరలో వారి ఇంటికి వచ్చి అండగా నిలుస్తానని కేసీఆర్ హామీఇచ్చారు.

## తెలుగు రాష్ట్రాల మధ్య మరోసారి జల వివాదం

నాగార్జునసాగర్:నవంబర్ 9 ప్రజావినికిడి:

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రెండు తెలుగు రాష్ట్రాల మధ్య మళ్లీ జలవివాదం మొదలైంది. వాస్తవంగా ఈ సంఘటన శుక్రవారం మధ్యాహ్నం జరుగగా నాగార్జునసాగర్ డ్యాం అధికారులు ఇది సున్నితమైన విషయంగా భావించి ఉన్నతాధికారులకు ఇచ్చిన సమాచారాన్ని బయటికి రా కుండా జాగ్రత్త పడ్డారు. ఆలస్యంగా అందిన సమాచారం మేరకు వివరాలు ఈ విధంగా ఉన్నాయి. తెలంగాణ రాష్ట్రంలోని నాగార్జునసాగర్ ప్రాజెక్టు ఇరిగేషన్ శాఖ అధికారులు, సిబ్బంది శుక్రవారం కుడి కాలువపై ఏ ర్పాటు చేసిన వాటర్ గేజ్ వద్ద వాటర్ రీడింగ్ తీసుకోకుండా ఆంధ్ర ప్రాంతానికి చెందిన ఇ రిగేషన్ శాఖ అధికారులు అడ్డుపడ్డారని తెలుస్తోంది. ఈ దశలో రెండు రాష్ట్రాలకు చెందిన ఇరిగేషన్ శాఖకు చెందిన సిబ్బంది మధ్య వాగ్వాదం జరిగి,

చివరకు ఒకరినొకరు తోసుకోవడం వరకు వ్యవహారం వెళ్ళింది. ఈ దశ లో ఆంధ్ర ప్రాంత ఇరిగేషన్ శాఖ అధికారు లు కుడి కాలువకు సంబంధించిన నీటి విడుదల లెక్కలు చెప్పాలని, రీడింగులు తీయవద్దని%ొ% మీరు ఎవరికైనా చెప్పుకోండని%ొ% బెదిరింపు ధోరణితో వ్యవహరించారని తెలంగాణ ప్రాంత ఇరిగేషన్ శాఖకు చెందిన అధికారు లు, కిందిస్థాయి సిబ్బంది పేర్కొంటున్నారు. జరిగిన విషయాన్నంతటినీ తెలంగాణ అధికారులు అదే రోజు రాష్ట్ర ఇరిగేషన్ శాఖ ఉన్నతాధికారులకు, కృష్ణా రివర్ మేనేజ్‌మెట్ బోర్డ్ అధికారులుకు తెలియజేసినట్లు తెలుస్తోంది. ఇప్పటికైనా కెఆర్ఎంబి అధికారులు కలుగజేసుకోవాలని, డ్యాంపై కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని పలువురు ప్రజా సంఘాల నాయకులు కోరుతున్నారు.

# మహారాష్ట్రలో రేవంత్ చెప్పేవన్నీ అబద్ధాలే

### తెలంగాణలో పాదయాత్ర చేసే దమ్ముందా?

### ఆరు గ్యారంటీలు.. రేవంత్‌కు బండి సంజయ్ సవాల్



కరీంనగర్ నవంబర్ 9 ప్రజావినికిడి:

మహారాష్ట్రలో రేవంత్ చెప్పేవన్నీ అబద్ధాలేనంటూ కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ వ్యాఖ్యానించారు. 6 గ్యారంటీల అమలుపై తెలంగాణలో పాదయాత్ర చేసే దమ్ముందా?.నక్సలైట్ల భావజాలమున్న వాళ్లకు విద్యా కమిషన్ లో చోటు కల్పిస్తారా?" అంటూ విమర్శలు గుప్పించారు.కరీంనగర్‌లో కార్యకర్తలతో కలిసి 'జితేందర్ రెడ్డి' సినిమాను వీక్షించిన కేంద్ర మంత్రి.. అనంతరం మీడియాతో మాట్లాడారు. కాంగ్రెసోళ్లను కూడా నక్సలైట్లు దారుణంగా చంపిన విషయం మర్చిపోయారా?. సభ్య సమాజానికి ఏం సంకేతాలు పంపుతున్నట్లు?. తక్షణమే విద్యా కమిషన్‌ను రద్దు చేయాలి. ప్రజాస్వామ్యవాదులారా.. కమిషన్ రద్దు కోసం రోడ్డెక్కండి. తెలంగాణ ప్రజలు కేసీఆర్‌ను ఎప్పుడో మర్చిపోయారు?. జనం కష్టాల్లో ఉన్నా ఫాంహౌజ్‌కే పరిమితమైనోడిని లీడర్‌గా గుర్తిస్తారా?" అంటూ బండి సంజయ్ ప్రశ్నించారు.

# ఆరు గ్యారంటీల అమలుపై మోదీ చెప్పేవన్నీ అబద్ధాలే

(మొదటి పేజీ తరువాయి)

తెలంగాణలో రైతు రుణమాఫీ కాలేదని మోదీ 'ఎక్స్'లో చేసిన విమర్శలకు సరైన సమాధానం ఇచ్చాం. ఆ తరువాత ఆయన తన పోస్ట్‌ను తొలగించారు. పది నెలల్లోనే 50వేల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేశాం. ఏక్‌నాథ్ శిందే లేదా అజిత్‌పవార్ పార్టీ వారు వస్తే ఈ వివరాలన్నీ మేం ఇస్తాం. మహాలక్ష్మి పథకం కింద 49 లక్షల కుటుంబాలకు రూ.500కే గ్యాస్ సిలిండర్ ఇస్తున్నాం. దాదాపు 50 లక్షల మంది 200 యూనిట్ల ఉచిత విద్యుత్ ద్వారా లబ్ధి పొందుతున్నారు. వరి ధాన్యం కొనుగోలుపై క్వింటాకు రూ.500 చొప్పున బోనస్ అందిస్తున్నాం. 1.04కోట్ల మంది మహిళలు గత పది నెలల్లో ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం వినియోగించుకున్నారు. ఇందుకోసం రూ.3,541 కోట్లు ఆర్టీసీకి ప్రభుత్వం అందించింది. సామాజిక న్యాయం చేయడానికి తెలంగాణలో కులగణన చేపట్టాం. 2025లో కేంద్రం చేపట్టే జనగణనలో దీన్ని పరిగణనలోకి తీసుకోవాలని రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో తీర్మానం చేశాం.దేశంలో



మహారాష్ట్రలోనే ఎక్కువ రైతు ఆత్మహత్యలు జరిగాయి. కేంద్రం, ఇక్కడి రాష్ట్ర ప్రభుత్వాలు రైతు సంక్షేమాన్ని మరిచాయి. నల్లచట్టాలు తెచ్చి అదానీ, అంబానీలకు మేలు చేయాలని మోదీ భావించారు. దేశచరిత్రలో మహారాష్ట్రకు ప్రత్యేక స్థానం ఉంది. మేం చిన్నతనంలో మహారాష్ట్రలో మహాత్మా జ్యోతిబాపులే, బాలగంగాధర్ తిలక్, సావిత్రీబాయి పులే, డాక్టర్ బాబాసాహెబ్ అంబేడ్కర్ వంటి ఎందరో మహానుభావులు ప్రజల్లో చైతన్యం నింపి దేశానికి ఒక దారి చూపారని చదువుకున్నాం. అంతటి ఘనత ఉన్న గడ్డపై ఏక్‌నాథ్ శిందే, అజిత్‌పవార్ వంటి నేతలున్నారని పెద్దయిన తరవాత చూస్తున్నాం. ఇలాంటి వారి చేతుల్లోకి ఈ రాష్ట్రం వెళ్లకూడదంటే భాజపాను ఓడించాలి. మహారాష్ట్రకు రావాల్సిన 17 మెగా ప్రాజెక్టులు మోదీ గుజరాత్‌కు తరలించుకుపోయారు. దేశంలో మహారాష్ట్ర ఆర్థికంగా నంబర్‌వన్‌బీ జనాభా, పార్లమెంటు స్థానాల్లో రెండోస్థానంలో ఉంది. మీ పక్కనే మేం ఉన్నాం. నేను మీ సోదరుడిని. కాంగ్రెస్ ఇచ్చిన హామీలను అమలుచేస్తుంది" అని రేవంత్ చెప్పారు.

ముంబయి: కాంగ్రెస్ అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో ఆ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయడం లేదన్న భాజపా విమర్శలను హిమాచల్‌ప్రదేశ్ సీఎం సుఖ్వీందర్ సింగ్ సుఖు, కర్ణాటక ఉపముఖ్యమంత్రి డి.కె.శివకుమార్ సైతం ఖండించారు. వారు ముంబయిలో విలేకరులతో మాట్లాడుతూ తమ తమ రాష్ట్రాల్లో అమలు చేస్తున్న కాంగ్రెస్ హామీల వివరాలను వెల్లడించారు. తాము అమలు చేస్తున్న పథకాలు ప్రజలకు ఎలా ఉపయోగపడుతున్నాయో పరిశీలించేందుకు మహాయుతి నేతలు తమ రాష్ట్రంలో పర్యటించాలని శివకుమార్ సూచించారు.

# నవంబర్ 14 నుంచి డిసెంబర్ 9 వరకు ప్రజా విజయోత్సవాలు

(మొదటి పేజీ తరువాయి)

ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో ఏడాది కాలంలో ఎన్నో అభివృ ద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపట్టామన్నారు. చేపట్టిన కార్యక్రమాలను, ప్రభు త్వ విజన్‌ను తెలియచేసేలా కార్యక్రమాలను నిర్వహించనున్నట్టు చెప్పారు. ఈ 26 రోజుల కార్యక్రమాల్లో ప్రభుత్వ గ్యారెంటీ పథకాలైన మహిళలకు ఆర్టీసీ లో ఉచిత బస్సు ప్రయాణం, రూ. 500 లకే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉ చిత విద్యుత్, రాజీవ్ ఆరోగ్య శ్రీ, ఇం దిరా మహిళా శక్తి తదితర పథకాలతోపాటు ప్రభుత్వం అమలుచేస్తున్న అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలపై చై తన్య పరుస్తామని తెలిపారు. ఇప్పటికే 50 వేల ఉద్యోగాలను ఇచ్చామని, దా దాపు రూ. 18 వేల కోట్ల రూపాయల వ్యవసాయ రుణాలు మాఫీ చేయడంతో పాటు మహిళా సంఘాలకు 20 వేల కో ట్ల వడ్డీ లేని రుణాలను అందచేశామని గుర్తు చేశారు. నెహ్రూ జయంతి సందర్భంగా ఉత్సవాలను ప్రారంభిస్తామని చెప్పారు. చివరి రోజైన డిసెంబర్ 9 న హైదరాబాద్‌లో వేలాది మంది కళాకారులతో ప్రదర్శనలు, లేజర్ షోలు, క్రాకర్స్ ప్రదర్శన తదితర కార్యక్రమాలను పెద్ద ఎత్తున ఏర్పాటు చేస్తున్నామన్నారు.ఈ మధ్యకాలంలో టీజీపీఎస్సీలో ఎంపికైన గ్రూప్ 4 అభ్యర్థులకు నియామక పత్రాలు అందిస్తామన్నారు. వివిధ శాఖలకు సంబంధించిన పాలసీ విధానాలను ప్రకటిస్తామని వివరించారు. పలు కంపెనీలతో పరిశ్రమల ఏర్పాటుకు ఒప్పందాలు కుదుర్చకోవడం, స్పోర్ట్ యూనివర్సిటీకి ఫౌండేషన్, 16 నర్సింగ్ కళాశాలలు, 28 పారా మెడికల కళాశాలల ప్రారంభోత్సవం, ఉస్మానియా ఆసుపత్రి నూతన భవన నిర్మాణానికి శంకుస్థాపన, తదితర కార్యక్రమాలను ఏర్పాటు చేశామని భట్టి విక్రమార్క వెల్లడించారు. కొత్తగా రాష్ట్ర డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ ప్రారంభిస్తామన్నారు. పోలీస్ శాఖ ద్వారా డ్రగ్స్ వ్యతిరేక కార్యక్రమాలు, డాగ్ షోలు, పోలీస్ బ్యాండ్ ప్రదర్శనలను కూడా ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. కార్యక్రమాలకు సంబంధించి పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని సంబంధిత శాఖల కార్యదర్శులను ఉప ముఖ్యమంత్రి ఆదేశించారు.

# డిసెంబర్ 9లోపు రుణమాఫీ

రామన్నపేట నవంబర్ 9 ప్రజావినికిడి:

రైతుల సమస్యలను తీర్చడానికి తమ ప్రభుత్వ కృతనిశ్చయంతో ఉందని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా, రామన్నపేట ప్రాథమిక వ్య వసాయ సహకార సంఘంలో రూ.3.5 కో ట్లతో నిర్మించిన నూతన భవనాన్ని శనివారం నకిరేకల్ ఎంఎల్ఎ వేముల వీరేశంతో కలిసి జిల్లా ఇన్‌చార్జి మంత్రి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఆయన మా ట్లాడుతూ..ప్రతి రైతు సమస్యలనుప్రభు త్వం పరిష్కరిస్తుందని అన్నారు. 22 లక్షల మంది రైతులకు ప్రభుత్వం రుణమాఫీ చేసిందని, మిగిలిన వారికి డిసెంబర్ 9లోగా పూర్తి చేస్తామని తెలిపారు.

ప్రభుత్వం ఏర్పడిన ఏడాదిలోపు రుణమాఫీ చేసిన ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ అని అన్నారు. ధాన్యాన్ని ప్రభుత్వ పూర్తి స్థాయిలో కొనుగోలు చేస్తుందని, ఈ విషయంలో రైతులు ఆందోళన చెందవద్దని భరోసా ఇచ్చారు. వడ్ల కొనుగోలు విషయంలో మిల్లర్లతో



సిఎం సమావేశం నిర్వహించారని, రైతులు పండించే పంటకు ప్రభుత్వం 3 వేల కోట్ల రూపాయలతో పంటల బీమా ఏర్పాటు చేయబోతోందని తెలిపారు. ఎన్నికష్టాలు వచ్చినా రైతులను ఆదుకోవడానికి తమ ప్రభుత్వం సిద్ధంగా ఉందని అన్నారు. పెండింగ్‌లో ఉన్న నీటి పారుదల ప్రాజెక్టులు పూర్తి చేస్తామని అన్నారు.

నేతన్నల రుణమాఫీ చేయడానికి ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని, త్రిఫ్ట్ కింద 100 కోట్ల రూపాయలు మంజూరు చేశామన్నారు. చేనేతల అభివృద్ధికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని, వారి పెండింగ్ నిధులను సత్వరం మంజూరు చేస్తామని అన్నారు. రద్దయిన ఆప్కోను పునరుద్ధరించి చేనేత వస్త్రాలను కొనుగోలు చేయడానికి ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. చేనేత సంఘాలలో పేరుకుపోయిన వస్త్రాలను వెంటనే కొనుగోలు చేయాలని జౌళి శాఖ అధికారికి ఫోన్ ద్వారా ఆదేశించారు. గత ప్రభుత్వంలో కేంద్రం నుండి వచ్చే వివిధ పథకాలను అమలు చేయకపోవడంతో సహకార సంఘాలు కోట్లాది రూపాయలు నష్టపోయాయన్నారు. చేనేత ద్వారా రాష్ట్రంలో ఆడబిడ్డకు నాణ్యమైన స్త్రీ శక్తి చీరలను పంపిణీ చేస్తామని తెలిపారు. సొంత నిధులతో నూతన హంగులతో పిఏసిఎస్ భవనం ఏర్పాటు చేసుకోవడం అభినందనీయమని కొనియాడారు. భవనానికి అవసరమైన సిసిరోడ్డు , గోదాం తదితర సౌకర్యాల ఏర్పాటుకు ఎంఎల్ఎ నిధుల ద్వారా వెంటనే మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి ఛైర్మన్ కుంభం శ్రీనివాస్‌రెడ్డి, డిసిఎంఎస్ ఛైర్మన్ బోళ్ల వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కెసిఆర్ పేరు ఎవరూ చెరిపేయలేరు

హైదరాబాద్, నవంబర్ 9 ప్రజావినికిడి:

తెలంగాణ ఉన్నంత కాలం కెసిఆర్ ఉంటారు%ొ%ఆ పేరును ఎవరు చెరిపేయలేరు%ొ%గుర్తు పెట్టుకో మిస్టర్ చీఫ్ మినిస్టర్ రేవంత్ అంటూ బిఆర్ఎస్ వ ర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ ట్వీట్ చేశారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కెసిఆర్‌పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యలపై కెటిఆర్ ఘా టుగా స్పందించారు. నువ్వు స్లిపర్లు వేసుకొని రాజకీయాల్లోకి వచ్చేందుకు పనికిమాలిన పో రనిలా తిరుగుతున్నప్పుడే %ొ%ఆయన తెలంగా ణ కోసం, తెలంగాణ ప్రజల కోసం తన పదవి కి తృణప్రాయంగా రాజీనామా చేశాడు.. ను వ్వు పార్టీ టిక్కెట్ కోసం లాబీయింగ్‌లో బిజీ గా ఉన్నప్పుడే%ొ%ఆయన తెలంగాణ స్వరాష్ట్రం కావాలని స్వప్నించాడు అంటూ రేవంత్‌రెడ్డి ఉద్దేశించి వ్యాఖ్యానించారు. కెసిఆర్ ఎంతో ప ట్టుదలతో పోరాటం చేసి తెలంగాణ సాధించారన్నారు.తెలంగాణ గొంతుకలను అణచివేయడానికి నువ్వు తుపాకీ పట్టుకున్నప్పుడు%ొ% ఆయన తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తన ప్రాణాలను పణంగా పెట్టాడని, తెలంగాణ రాష్ట్రాన్ని అస్థిరపరచడానికి నీ చేతులు 'డబ్బుల బ్యాగులు' పట్టుకున్నప్పుడుసాధించిన తెలంగాణను దేశంలోనే చరిత్ర సృష్టించే విధంగా తయారు చేసేందుకు ఆయన తన మేధస్సుకు పదును పెట్టారని తెలిపారు. సాధించిన తెలంగాణను సగర్వంగా తలెత్తుకొనేలా చేసిన కెసిఆర్ ఈ రాష్ట్రానికి గర్వకారణం..నీలాంటి జోకర్ ఆయన మీద పిచ్చి ప్రచారాలు చేస్తూ, దుర్భాషలాడి చరిత్ర నుంచి



ఆయన పేరు చెరిపివేయవచ్చని అనుకోవటం మూర?త్వమని సిఎం రేవంత్‌రెడ్డిని ఉద్దేశిస్తూ పేర్కొన్నారు.హుజురాబాద్ ఎంఎల్ఎ కౌశిక్ రెడ్డిపై పోలీసుల దాడిని కెటిఆర్ ఖండించారు. దళిత బంధు లబ్ధిదారులకు రెండో విడత ఆర్థిక సాయం చేయాలని అడిగితే ఎంఎల్ఎ అని కూడా చూడకుండా పోలీసులు విచక్షణరహితంగా దాడి చేస్తారా..? అని ప్రశ్నించారు. ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే ప్రజా ప్రతినిధులపై కూడా దాడికి తెగబడటమేనా ఇందిరమ్మ రాజ్యమంటే..? అని అడిగారు. ఇచ్చిన హామీలు అమలు చేయటం చేతగానీ దద్దమ్మ రేవంత్ సర్కార్%ొ%అడిగిన వారిపై దాడులు చేసే సంస్కృతికి తెరలేపిందని మండిపడ్డారు. ప్రభుత్వ పెద్దల మెప్పు పొందేందుకు పోలీసులు ఓవరాక్షన్ చేస్తే%ొ%తాము వచ్చాక తప్పకుండా మిత్తితో చెల్లిస్తామని హెచ్చరించారు.

కౌశిక్ రెడ్డి అంటే ఈ సిఎం రేవంత్ రెడ్డికి భయం పట్టుకుందని, ప్రభుత్వాన్ని ఎప్పటికప్పుడు నిలదీస్తున్న కౌశిక్ రెడ్డిపై రేవంత్ రెడ్డి కక్ష పెంచుకున్నాడని ఆరోపించారు. మొన్న ఈ మధ్యనే బిఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరిన ఎంఎల్ఎ గాంధీతో గుండాగిరి చేయించి కౌశిక్ రెడ్డిపై దాడి చేసే ప్రయత్నం చేశారని, అయినా వెనక్కి తగ్గకుండా ప్రజల కోసం పోరాటం చేస్తున్న కౌశిక్ రెడ్డిపై ఈసారి పోలీసుల ద్వారానే రేవంత్ రెడ్డి దాడి చేయించాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రశ్నిస్తే భయపడి దాడులకు పాల్పడే ఇంత పిరికి ప్రభుత్వాన్ని ఎప్పుడూ చూడలేదని వ్యాఖ్యానించారు. ఇలాంటి తాటాకు చప్పుళ్లకు బిఆర్ఎస్ సైనికులెవరు భయపడరని స్పష్టం చేశారు. కౌశిక్ రెడ్డిపై దాడి చేసిన పోలీసులపై చర్యలు తీసుకోవాలని, అదే విధంగా పోలీసులు అరెస్ట్ చేసిన బిఆర్ఎస్ కార్యకర్తలందరినీ వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

నేడు హన్మకొండకు కెటిఆర్

ఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ ఆదివారం హన్మకొండ, వరంగల్‌లో పర్యటించనున్నారు. మధ్యాహ్నం 12 గంటలకు హన్మకొండలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు తక్కల్లపల్లి సత్యనారాయణ రావు కూతురి వివాహానికి హాజరవుతారు. మధ్యాహ్నం 1:30 గంటలకు వరంగల్ పశ్చిమ నియోజకవర్గ మాజీ ఎంఎల్ఎ, జిల్లా పార్టీ అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ ఆధ్వర్యంలో జిల్లా పార్టీ కార్యాలయంలో భోజనం చేసిన తర్వాత పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహిస్తారు.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం తెలుగు దినపత్రిక
ఆదివారం 10 నవంబర్ 2024

# ప్రమాదంగా మారుతున్న

## గౌరెల్లి టు కుత్బుల్లాపూర్ ఫారెస్ట్ రోడ్డు



ప్రజావినికిడి,(అబ్దుల్లాపూర్మెట్):మండలం పెద్ద అంబర్ పేట మున్సిపాలిటీ పరిధిలో గౌరెల్లి నుండి కుత్బుల్లాపూర్ గ్రామ ఫారెస్ట్ రోడ్లో లో కుంట్లూరు డబల్ రోడ్డు సాంక్షన్ అయ్యింది కానీ ఈ రోడ్లో లో గౌరెల్లి నుండి కుత్బుల్లాపూర్ వరకు వెళ్లే దారిలో ప్రతిరోజు ఉదయం రాత్రి పూట వాహనాలు రావడం వల్ల ప్రతిరోజు ప్రమాదాలు జరుగుతున్నాయని గ్రామ ప్రజలు కుత్బుల్లాపూర్ గ్రామ ప్రజలు వాపుతున్నారు సింగిల్ రోడ్డు వల్ల చాలా సమస్యలు వస్తున్నాయని అనేక సమస్యలు ఎదుర్కొంటున్నామని వచ్చే పోయే వాహనాలు వేగంగా రావడం వల్ల ప్రతిరోజు ప్రమాదాలు జరుగుతున్నాయని గురవుతున్నాయని గ్రామస్తులు అన్నారు. ఈ గ్రామానికి గౌరెల్లి నుండి కుత్బుల్లాపూర్ చౌరస్తా వరకు రోడ్డు మంజూరు జరిగిన ఎటువంటి చర్యలు తీసుకోలేదని ఈ విషయంపై ఎమ్మెల్యే దృష్టికి ఎంపి దృష్టికి తీసుకెళ్లామని అధికారుల దృష్టికి కూడా తీసుకెళ్లామని కానీ వారు ఏమాత్రం పట్టించుకోవడంలేదని గ్రామస్తులు వాపొస్తున్నారు. ఇప్పటికైనా ఈ రోడ్డుని వెడల్పు చేసి డబల్ రోడ్డు వేయాలని గ్రామస్తులు కోరారు.

# 24 గంటల్లో బీసీ విద్యార్థుల ఫీజు బకాయిలు చెల్లించాలి..

## అల్లంపల్లి రామకోటి



ప్రజావినికిడి,(అంబర్ పేట్):
24 గంటల్లో బీసీ విద్యార్థుల ఫీజు బకాయిలు చెల్లించాలని లేకపోతే విద్యార్థి సంఘాలతో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు అల్లంపల్లి రామకోటి ప్రభుత్వానికి హెచ్చరించారు. హైదరాబాద్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ విద్యార్థుల స్కాలర్ షిప్‌లు,ఫీజు బకాయిలు 4వేల కోట్లను వెంటనే ప్రభుత్వం విడుదల చేయాలని డిమాండ్ చేశారు.పీజుల బకాయిలు చెల్లించక పోవడంతో విద్యార్థులు నానా యాతనలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే విద్యార్థుల స్కాలర్ షిప్‌లు,ఫీజు రియంబర్స్‌మెంట్, ఉద్యోగాలను కల్పిస్థామని రాహుల్ గాంధీ ఇచ్చిన హామీలు ఏమయ్యాయని ప్రశ్నించారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఏడాది దగ్గర పడుతున్నా ఎక్కడ వేసిన గొంగడి అక్కడే వేసినట్టు ఉందని ఎద్దేవ చేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి విద్యార్థుల స్కాలర్ షిప్,ఫీజు బకాయిలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చశారు.లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళనలను చేపట్టి సెక్రటేరియట్ ను ముట్టడి చేస్తామని ప్రభుత్వానికి హెచ్చరించారు.

## డ్రైనేజీ సమస్య వెంటనే పరిష్కరించాలని..
## జలమండలి డీజీఎం సివరేజస్ కలిసి వినతి పత్రం అందజేసిన హైదర్ గూడ బస్తీకి చెందిన సోమారం రాజ్ కూమార్..
### ఎలక్ట్రానిక్ మీడియా రిపోర్టర్లు బాలసుబ్రమణ్యం, శ్రీకాంత్,బాలమురళి కృష్ణ..



**ప్రజావినికిడి, (రాజేంద్రనగర్): నవంబర్ 9,:** రాజేంద్రనగర్ నియోజకవర్గం అత్తాపూర్ దశాబ్ద కాలం క్రితం వేసిన అంతర్గత డ్రైనేజీ పైప్ లైన్ వ్యవస్థ పూర్తిగా పనికిరాకుండా పోయిందని దీంతో డ్రైనేజీలో మురుగు నీరు సాఫీగా వెళ్లేందుకు వీలు లేకుండా పోయి, మురుగు కంపు కొడుతుందని,హైదర్ గూడ బస్తీకి చెందిన సోమారం రాజ్ కూమార్,ఎలక్ట్రానిక్ మీడియా రిపోర్టర్లు బాలసుబ్రమణ్యం, శ్రీకాంత్,బాలమురళి కృష్ణ అన్నారు.ఈ మేరకు జలమండలి సివరేజస్ డీజీఎం ను ఆయన చాంబర్ లో కలిసి వినతి పత్రాన్ని అందజేసి కోరడం జరిగిందని అందుకు డీజీఎం సానుకూలంగా స్పందిస్తూ,వెంటనే డ్రైనేజీ పనులను మొదలు పెట్టి పూర్తి చేయమని సదరు కాంట్రాక్టర్ ను చరవాణిలో ఆదేశించారని తెలిపారు.వెంటనే పనులను మొదలు పెట్టి పూర్తి చేసేందుకు ఆదేశాలను ఇవ్వడంతో హర్షం వ్యక్తం చేశారు.

## ఫుట్ పాత్ ల పై వెలసిన కట్టడాలను కూల్చి వేసిన జిహెచ్ఎంసి టౌన్ ప్లానింగ్ అధికారులు..
### భారీ బందోబస్తు పోలీస్ ల తో కూల్చివేతల పర్వం...





ప్రజావినికిడి (రాజేంద్రనగర్): రాజేంద్రనగర్ శాస్త్రీపూరం లో ఫుట్ పాత్ ల పై వెలసిన కట్టడాలను కూల్చి వేస్తున్న జిహెచ్ఎంసి టౌన్ ప్లానింగ్ అధికారులురోడ్డుకు ఇరువైపులా 3 నుండి 4 కిలోమీటర్లు వెలసిన వ్యాపార సముదాయాలు ఫుట్ పాత్,రోడ్ల లను కబ్జా చేసిన వ్యాపారులుఫుట్ పాత్ కబ్జా చేయడంలో తీవ్ర ఇబ్బందులు పడుతున్న వాహనదారులుసాయంత్రం వేళలో గంటల తరబడి ట్రాఫిక్ జామ్..తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న కాలనీ వాసులు100 మంది పోలీస్ బందోబస్తు తో కూల్చివేతల పర్వం చేపట్టారు.

# కుత్బుల్లాపూర్ శ్రీ భూనిల సమేత వెంకటేశ్వర స్వామి ఆలయ చైర్మన్ కొంథ్ర ఎల్లమయ్య ఆద్వర్యంలో స్వామి వారి కళ్యాణ మహొత్సవం..





ప్రజావినికిడి,(అబ్దుల్లాపూర్ మెట్టు):
మండలంలోని కుత్బుల్లాపూర్ గ్రామంలో శ్రీ శ్రీ శ్రీ భూనీలా సమేత వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ప్రతి నెల జరిగే మాస కళ్యాణం లో భాగంగా శనివారం నాడు వెంకటేశ్వర స్వామి వారి కళ్యాణ మహొత్సవంను ఆలయంలో ఘనంగా నిర్వహించారు. స్వామివారికి నూతన వస్త్రాలు, తలంబ్రాలు,ఆలయ చైర్మన్ డైరెక్టర్లు, సమర్పించారు.ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ కొంథ్ర ఎల్లమయ్య మాట్లాడుతూ, వెంకటేశ్వర స్వామి కళ్యాణాన్ని ప్రతి నెలలో నిర్వహిస్తున్నామని, అదే విధంగా నిత్య అన్నదానం కూడా ఏర్పాటు చేస్తున్నామని,నేను నూతన చైర్మన్ గా నాపై దేవాలయ అభివృద్ధి బాధ్యత నాపై ఉన్నదని ఈ ఆలయాన్ని మరింత అభివృద్ధి పరచడానికి కృషి చేస్తానని, దేవాలయానికి కల్యాణ మండపం, గాలిగోపురం నిర్మించడానికి ప్రయత్నిస్తానని,గ్రామ పెద్దలు,నాయకులు, దాతలు సహకరించాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ డైరెక్టర్లు శ్రీకాంత్ రెడ్డి, దేవేందర్ గౌడ్, లావణ్య కాశీనాథ్ గౌడ్, మబ్బు కృష్ణ,దుర్గం రాజు యాదవ్,అరుణ్ గౌడ్,రంగ రౌతు శ్రీనివాసు,భారతి రమేష్ ,బత్తుల కృష్ణ యాదవ్,నాయని ప్రణయ్ ముదిరాజ్, శ్రీను గుప్తా,అర్చకులు సారంగపాణి హరికృష్ణ మాచార్యులు,మాజీ ఎంపీటీసీ భీమగౌని భాస్కర్ గౌడ్,గ్రామ పెద్దలు ప్రజలు,మహిళలు, స్థానిక నాయకులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# సాహెబ్ నగర్ గ్రామరైతులతో ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి సమావేశం..

ప్రజావినికిడి,(ఎల్బీనగర్):
బి.ఎన్.రెడ్డి.నగర్ డివిజన్ శివారు కాలనీల డ్రైనేజీ అవుట్ లెట్ కోసం సాహెబ్ నగర్ గ్రామరైతులతో తన కార్యాలయంలో సమావేశం అయిన ఎల్బీనగర్ శాసనసభ్యుడు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ,సాగర్ కాంప్లెక్స్ నుండి వచ్చే వరద నీటిని కాప్రాయ్ చెరువులోకి రాకుండా గుర్రంగూడ ఫారెస్ట్ నుండి విపశ్యన ధ్యాన కేంద్రం మీదుగా దిగువన ఉన్న శ్రీ గాయత్రినగర్,పాపిరెడ్డి కాలనీ అలాగే క్రిస్టల్ విల్లాస్ మీదుగా తీసుకెళ్లి మునగనూర్ మీదుగా అంబర్ పెట్ శివారులో కలపాలని ప్రణాళిక చేయడం జరిగింది.ఇందులో భాగంగా ఇట్టి ట్రంక్ లైన్ పనులు క్రిస్టల్ విల్లాస్ ఎదురుగా ఉన్న రైతుల పొలాల వరకు వచ్చి ట్రంక్ లైన్ పనులు ఆగిపోవడం జరిగింది.దీంతో ఈ రోజు



సాహెబ్ నగర్ గ్రామ రైతులతో ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి తన కార్యాలయంలో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.ఇట్టి సమావేశంలో సమావేశంలో ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి మాట్లాడుతూ,ప్రజా అవసరాలు గుర్తించి 21కాలనీల డ్రైనేజీ సమస్య ట్రంక్ లైన్ కోసం తమ పొలాల నుంచి కొంత స్థలం ఇవ్వాలని కోరారు.అలాగే ప్రభుత్వం నుంచి వచ్చే అన్ని సదుపాయాలు మీకు అందిస్తామని హామీ ఇచ్చారు.మీరు అట్టి స్థలం ఇస్తే దాదాపు శివారు ప్రాంతాల్లో ఉన్న 21 కాలనీవాసులకు ఎంతో మేలు చేసినవారు అవుతారు అని ఎమ్మెల్యే రైతులకు విజ్ఞప్తి చేశారు.దానికి రైతులు కూడా సానుకూలంగా స్పందించడం జరిగింది.అలాగే తమకు రెండు రోజుల్లో సమయం ఇస్తే రైతులందరం మాట్లాడుకొని ఈ సమస్యను పరిష్కరించుకుందామని ఎమ్మెల్యే కు హామీ ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో భారస పార్టీ డివిజన్ అధ్యక్షులు కటికరెడ్డి అరవింద్ రెడ్డి,మాజీ కార్పొరేటర్ జిట్టా రాజశేఖర్ రెడ్డి,అధికారులు శ్రీనివాస్ రెడ్డి,దామోదర్ రెడ్డి,రైతులు జక్కిడి మోహన్ రెడ్డి,జక్కిడి శేఖర్ రెడ్డి,జక్కిడి సంజీవ రెడ్డి,జక్కిడి లక్ష్మరెడ్డి తదితర రైతులు పాల్గొన్నారు.

# షాద్ నగర్ ప్రభుత్వ ఆసుపత్రికి పది వీల్ చైర్లు..

## షాద్ నగర్ ఆర్డీవో ఎన్.ఆర్.సరిత.. : ఫరూఖ్ నగర్ జడ్పీ హైస్కూల్ ను తనిఖీ చేసిన ఆర్డీవో..



ప్రజావినికిడి,(షాద్ నగర్):
రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి ఆదేశాల మేరకు షాద్ నగర్ ప్రభుత్వ కమ్యూనిటీ ఆసుపత్రికి శనివారం స్థానిక ఆర్డీవో ఎన్.ఆర్.సరిత వది వీల్ చైర్లను అందజేశారు.ఇటీవలే జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించి సమస్యలను తెలుసుకున్నారు.ఈ సందర్భంగా అత్యవసరంగా రోగులకు అవసరపడే వీల్చైర్ల కొరత ఉన్న విషయాన్ని సిబ్బంది ద్వారా తెలుసుకున్న కలెక్టర్ స్థానిక ఆర్డీవో ఎన్.ఆర్.సరితకు వాటిని సమకూర్చాల్సిందిగా ఆదేశించారు.ఈ సందర్భంగా ఆర్డీవో వీల్ చైర్లను ఆసుపత్రి సూపరింటెండెంట్ శ్రీనివాస్ రెడ్డికి అందజేశారు.

### జడ్పీ హైస్కూల్ ను తనిఖీ చేసిన ఆర్డీవో

పట్టణంలోని ఫరూఖ్ నగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను షాద్ నగర్ ఆర్డీవో ఎన్.ఆర్.సరిత సందర్శించారు. పాఠశాల పర్యావరణం అపరిశుభ్రంగా ఉండడంతో సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా స్థానిక మున్సిపల్ కమిషనర్ వెంకన్నతో ఫోన్ ద్వారా మాట్లాడి పాఠశాల ఆవరణలో పారిశుద్ధ పనులను వెంటనే వేయించాలని కోరారు. అనంతరం పాఠశాలలో మధ్యాహ్న భోజనానికి సంబంధించిన వంటకాలు, భోజనాలను పరిశిలించారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని సూచించారు. ఆనంతరం పాఠశాల విద్యార్థులతో ఆమె నేరుగా మాట్లాడారు.




# వ్యభిచారం గృహంపై పోలీసులు దాడి..ముగ్గురు యువతులకు విముక్తి



హైదరాబాద్, నవంబర్ 9 ప్రజావినికిడి:
యువతులతో వ్యభిచారం చేయిస్తున్న ముఠాను హైదరాబాద్ యాంటీ హ్యుమన్ ట్రాఫికింగ్ పోలీసులు శనివారం అరెస్టు చేశారు. వ్యభిచారం నిర్వహిస్తున్న భార్యభర్తతోపాటు విటుడు, వ్యభిచారం చేస్తున్న ముగ్గురు యువతులను అరెస్టు చేశారు. వారి వద్ద నుంచి కండోమ్స్, 11 మొబైల్ ఫోన్లు, డివిఆర్, గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. పోలీసుల కథనం ప్రకారం%ౌ%బంగ్లాదేశ్ దేశానికి చెందిన సలీం మండల్ నగరానికి వచ్చి నార్సింగిలో అతడి భార్య మారియా ఇమ్‌చెన్‌తో కలిసి ఉంటున్నాడు. ఇద్దరు బంగ్లాదేశ్, పశ్చిమబెంగాల్‌కు చెందిన యువతులతో వ్యభిచారం చేయిస్తున్నారు. మణికొండకు చెందిన యువతి(22), పశ్చిమ బెంగాల్‌కు చెందిన యువతి(20),అస్సాం రాష్ట్రానికి చెందిన యువతి(21)తో కలిసి లకిడికాపూల్‌లోని అక్షయ హోటల్‌లో వ్యభిచారం చేయిస్తున్నారు. ఈ విషయం హైదరాబాద్ యాంటీ హ్యుమన్ ట్రాఫిక్ పోలీసులకు తెలియడంతో హోటల్‌పై దాడి చేశారు. ఈ సమయంలో అక్కడ ఉన్న ఎపిలోని పశ్చిమ గోదావరి జిల్లా, నేలపోగుల, తూర్పు కాపుల పేటకు చెందిన నాడిపూడి నాగ నర్సింహాబాబు(27) అరెస్టు చేశారు. నగరంలో ప్రైవేట్ ఉద్యోగం చేస్తున్న నర్సింహాబాబు యువతుల కోసం హోటల్‌కు రావడంతో అదుపులోకి తీసుకున్నారు. ఎసిపి ఆంజనేయులు ఆధ్వర్యంలో ఎస్సై అజీజ్, హెచ్‌సి భూపాల్ రెడ్డి, పిసిలు రాజ్‌కుమార్, నరేష్‌కుమార్, దివాకర్, సాయికుమార్, చంద్రకళా తదితరులు దాడి చేశారు.

# సదర్ ఉత్సవాలను విజయవంతం చేయండి..



ప్రజావినికిడి,(షాద్ నగర్):
10 తేదీ న నవంబర్ ఆదివారం నాడు షాద్ నగర్ పట్టణంలో పార్టీలకు, కులాలకు అతీతంగా ఘనంగా జరగబోయే సదర్ ఉత్సవాలలో షాద్నగర్ నియోజకవర్గంలోని ప్రజలందరూ పెద్ద ఎత్తున పాల్గొని హిందూ ఐక్యతను చాటాలని కోరుతున్నాను.ఉత్సవాలలో భాగంగా ఎవరికీ ఇబ్బంది కలగకుండా జాగ్రత్త వహించాలని మనవి. అందేల సందీప్ యాదవ్భారతీయ జనతా యువమోర్చ జిల్లా కార్యదర్శి

# ధాన్యం కేంద్రాల్లోనే మొలకలొస్తుంటే సీఎంకు సిగ్గులేదా..?

## రైతులపై రేవంత్‌ది బస్మాసుర హస్తం
## రైతులంటే ఎందుకంతా చులకన..?
## వడ్ల కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి



భువనగిరి నవంబర్ 9 ప్రజావినికిడి:
25 రోజులుగా వరి కొనుగోలు కేంద్రాల వద్దనే ఉండటంతో అక్కడే వాటికి మొలకలొస్తున్నాయని, వాటిని చూసైనా సీఎం రేవంత్‌కు సిగ్గు అనిపించడం లేదని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ఎద్దేవా చేశారు. ౧ైతులపై కాంగ్రెస్ బస్మాసుర హస్తంగా మారిందన్నారు. యాదాద్రి జిల్లా పోచంపల్లి మండల కేంద్రంతోపాటు రేవన్నపల్లిలో వడ్ల కొనుగోలు కేంద్రాలను కిషన్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా రైతుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. 20 రోజులైనా కాంగ్రెస్ సర్కారు ధాన్యం కొంటలేదని మంత్రి దృష్టికి తీసుకొచ్చారు. దీంతో కలెక్టర్‌కు ఆయన ఫోన్ చేశారు. అయితే స్విచ్ ఆఫ్ రావడంతో అడిషనల్ కలెక్టర్‌తో మాట్లాడారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు సౌకర్యాలు కల్పించకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. 'ట్రాన్స్?పోర్టు, బస్తాలు, బస్తా సుతిల్?, హమాలీ చార్జీలు ఇలా మొత్తం కేంద్రమే రాష్ట్రానికి చెల్లిస్తుందన్నారు. సివిల్ సప్లయ్స్ డిపార్ట్‌మెంట్ సహా ఐకేపీ వారికి కూడా కేంద్రమే కమిషన్ ఇస్తున్నదని, రాష్ట్ర సర్కారు కొనుగోళ్ల కోసం ఒకవేళ బ్యాంకు నుంచి అప్పు తీసుకుంటే దాని వడ్డీ కూడా కేంద్రమే చెల్లిస్తుందని తెలిపారు. రైతుల ధాన్యం కొనడంలో రాష్ట్ర సర్కారుకు వచ్చిన ఇబ్బంది ఏంటి?' అని నిలదీశారు. స్థానిక అధికారులు రాకపోవడంతో ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతులంటే అంత చులకనా.. అంత నిర్లక్ష్యమా? అని ఆగ్రహం వ్యక్తం చేశారు. సీఎం వస్తే అందరు పరిగెత్తుతారు.. ఇదేనా రైతంటే ఈ ప్రభుత్వానికి గౌరవం అంటూ ఫైరయ్యారు. ధాన్యం కొనుగోళ్ల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని చెప్పారు. ప్రభుత్వం ధాన్యం కాంటా చేయకపోవడంతో దళారులు తక్కువ ధరకు రైతుల నుంచి ధాన్యాన్ని కొంటున్నారని విమర్శించారు. ఇంత జరిగినా సంబంధిత అధికారులు అటువైపు కన్నెత్తి చూడకపోవడం ఏంటని అధికారులను నిలదీశారు. ధాన్యం దళారుల పాల్జేసుకుని నష్టపోవడమే రైతులకు దిక్కా అంటూ మండలించారు.

# రేవంత్ తాటాకు చప్పళ్లకు ఎవరూ బెదరరు

## కేటీఆర్ అరెస్టు చేయిస్తా అని లీకులు ఇస్తుండు
## ప్రశ్నించే గొంతుపై దాడి చేయాలని కుట్రలు
## నర్సాపూర్ విలేకరుల సమావేశంలో హరీశ్‌రావు



మెదక్, నవంబర్ 9 ప్రజావినికిడి:
రేవంత్ తాటాకు చప్పుళ్లకు ఇక్కడ ఎవరూ భయపడేవారు లేరని మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావు అన్నారు. కావాలనే కొందరితో కేటీఆర్‌ను అరెస్టు చేయిస్తున్నానని లీకేజీలు పంపుతున్నారని ఆయన ఆరోపించారు. మీ అన్యాయాలను ప్రశ్నిస్తూ.. మోసాలను ఎండగడుతున్న కేటీఆర్ మీద కుట్ర చేస్తున్నావ్ అంటే.. అది రాష్ట్ర ప్రజల మీద దాడి చేయడమే అని రేవంత్ రెడ్డిపై మాజీ మంత్రి హరీశ్‌రావు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. మెదక్ జిల్లా నర్సాపూర్‌లో మీడియాతో హరీశ్‌రావు మాట్లాడారు. కేటీఆర్‌ను అరెస్టు చేయిస్తా అని లీకులు రాయిస్తున్నారు. కేటీఆర్ ఏం చేసిండు.. హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ పెంచిండు.. రాష్ట్ర గౌరవం, ప్రతిష్టను పెంచిండు... ముంబై, ఢిల్లీ, బెంగళూరును కాదని హైదరాబాద్‌కు పెట్టుబడులు తెచ్చిండు. ఐటీలో తెలంగాణను నంబర్ వన్‌గా చేసిండు. నువ్వేమో డైవర్షన్ కోసం కేసులు పెడుతా..? అరెస్టులు చేయిస్తా..? అని లీకులు ఇస్తున్నవ్. నీ లీకులకు, తాటాకు చప్పుళ్లకు ఎవడు భయపడడు. ఇవాళ కేటీఆర్ మీద కుట్ర చేస్తున్నావ్ అంటే అది ప్రశ్నించే గొంతు మీద కుట్ర. ప్రశ్నించే గొంతు మీద దాడి. కేటీఆర్ నీ ప్రభుత్వాన్ని బట్టలు విప్పిండు. మీ అన్యాయాలను ప్రశ్నించిండు. మీ మోసాలను ఎండగట్టిండు. అందుకే నీవు కేటీఆర్ మీద పగ పట్టినవ్.. కక్ష పెంచుకున్నవ్. కానీ ఈ దాడి ఒక్క కేటీఆర్ మీద కాదు.. ఇది రాష్ట్ర ప్రజల మీద, బీఆర్ఎస్ పార్టీ మీద దాడి, ప్రశ్నించే గొంతు మీద దాడిగా మేం చూస్తున్నామని హరీశ్‌రావు పేర్కొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి చిల్లర మాటలు మాట్లాడుతున్నారు. మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి కేసీఆర్‌పై చేసిన వ్యాఖ్యలు అప్రజా స్వామికం. రాష్ట్రంలో పాలనను గాలికి వదిలేసి సీఎం, మంత్రులు గాలిమోటార్లలో చక్కర్లు కొడుతున్నారు. మూసీ దురావస్థకు కారణం కాంగ్రెస్, టీడీపీల పాలననే. రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసింది. ప్రజాబలంతోనే కాంగ్రెస్ కుట్రలను ఎదుర్కొంటాం అని హరీశ్‌రావు తేల్చిచెప్పారు.

# కుల గణనపై మీ వైఖరేంటి?

## మీరు దేశంలో దీనిని చేపడతారా లేదా -ఎంపి లక్ష్మణ్‌కు మంత్రి పొన్నం సవాల్



హైదరాబాద్, నవంబర్ 9 ప్రజావినికిడి:
కులగణనపై మీ అభిప్రాయం ఏమిటో స్పష్టంగా చెప్పాలని కాంగ్రెస్ పార్టీ బిజెపిని డిమాండ్ చేసింది. బిసిల పట్ల మీ వైఖరేంటో చెప్పాలని మంత్రి పొన్నం ప్రభాకర్ డిమాండ్ చేశారు. కుల గణనకు బీజేపీ అనుకూలమా కాదా అన్నది ఆ పార్టీ రాజ్యసభ ఎంపీ డా. లక్ష్మణ్ చెప్పాలని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. దేశవ్యాప్తంగా సర్వే చేసేందుకు కేంద్ర ప్రభుత్వంపై వత్తిడి తెస్తారా లేదా అని నిలదీశారు. తెలంగాణలో కులగణన సర్వేపై లక్ష్మణ్ అభిప్రాయం చెప్పాలని ప్రశ్నించారు. శనివారం గాంధీ భవన్‌లో మంత్రి పొన్నం ప్రభాకర్ మీడియా సమావేశం నిర్వహించారు, ఈ సమావేశంలో బీఆర్ఎస్, బీజేపీ పార్టీలపై తీవ్ర విమర్శలు గుప్పించారు. ఎన్నికల కోసం కులగణన జరుపుతున్నామని బీజేపీ నేతలు అంటున్నారని అన్నారు. సర్వేను అడ్డుకోవాలని చూస్తే లక్ష్మణ్ ద్రోహిగా మిగిలిపోతారని మంత్రి పొన్నం ప్రభాకర్ మండిపడ్డారు. స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు అమలు చేయాలా వద్దా అని నిలదీశారు. బీజేపీ ఎన్నికల్లో పూర్తిగా మతం రంగును పూసిందని ఆరోపించారు. లక్ష్మణ్ మీద గౌరవం ఉండేదని, కానీ ఇప్పుడు ఆ గౌరవాన్ని పోగొట్టుకున్నారని అన్నారు. బలహీన వర్గాలను అవమానించే విధంగా లక్ష్మణ్ మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు బీజేపీ వ్యతిరేకమని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. 'బీజేపీ నేతల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. రాజస్థాన్‌లో రిజర్వేషన్ అమలు చేస్తుంటే హేమంత్ సొరేన్‌ను అరెస్ట్ చేశారు. వీపీ సింగ్ రిజర్వేషన్లు తెస్తే కమండలం పేరు మీద పదవి నుంచి తప్పించారు. బలహీన వర్గాలకు చెందిన మోదీ బీసీల కోసం పదేళ్లలో ఏమైనా చేశారా చెప్పాలి. తెలంగాణలో బీజేపీ బీసీ ముఖ్యమంత్రిని చేస్తామని చెప్పి బీసీ అధ్యక్షుడిని తీసేశారు. సివిల్ సొసైటీలో అందరి అభిప్రాయం తీసుకుని కులగణన చేస్తున్నాం. కులగణనకు అడ్డం పడటానికి బీజేపీ చాలా ప్రయత్నాలు చేస్తుంది. ప్రభుత్వం ఏ డాక్యుమెంట్ అడగట్లేదు. సమాచారాన్ని ప్రభుత్వం గోప్యంగా ఉంచుతుంది. బీఆర్ఎస్ సర్వే చేపట్టలేకపోయింది. మేము చేస్తున్నాం సహకరించండి. మూసీ పరివాహక ప్రాంత ప్రజల జీవన విధానం మార్చాలని సీఎం రేవంత్ రెడ్డి ప్రక్షాళన చేస్తున్నారు. మీరు చేయలేని ప్రక్షాళన మేము చేస్తున్నాం సహకరించాలి.. వీలయితే సపోర్ట్ చేయాలి' అని మంత్రి పొన్నం ప్రబాకర్ అన్నారు. 'మాజీ మంత్రులు హరీష్‌రావు, కేటీఆర్ అన్నట్లు కులగొట్టిన ప్రాంతాలకు వస్తాం. పదేళ్లు అధికారంలో ఉన్న వారు, వారిచ్చిన గ్యారంటీలు ఏమయ్యాయి. ముందుగా చెప్పాలి. కిషన్ రెడ్డి ఏవిధంగా హైదరాబాద్‌కు ఉపయోగపడుతున్నారో టవర్ సర్కిల్ దగ్గర చర్చకు సిద్ధమా అంటే సప్పుడు చేయలేదు. జైలు కట్టినం కేసీఆర్ కుటుంబం అంతా జైలుకే అని బండి సంజయ్ అన్నారు. కేటీఆర్‌ని పామ్‌హౌస్ కేసులో ఎందుకు అరెస్ట్ చేయట్లేదని బండి సంజయ్ అంటున్నారు. చట్టాన్ని చేతుల్లోకి తీసుకొని మేము అరెస్ట్ చేయం. కేటీఆర్ , కేసీఆర్, హరీష్ రావులను అరెస్ట్ చేస్తామని మేము అనలేదు. పదేళ్లు అధికారంలో ఉండి ఢిల్లీలో దోస్తీ.. గల్లీలో కుస్తీ పట్టింది మీరు కాదా. రాష్ట్ర ప్రయోజనాల కోసం రాబోయే పార్లమెంట్ సెషన్‌లో ఢిల్లీకి వెళ్లి కొట్లాడతాం. తెలంగాణ అభివృద్ధిలో భాగస్వాములుగా ఉండక పోతే మీరు చరిత్ర హీనులుగా మిగిలిపోతారు' అని మంత్రి పొన్నం ప్రభాకర్ ధ్వజమెత్తారు.

# సమగ్ర సర్వేలో సిబ్బందికి చెదు అనుభవాలు

## ఎన్యుమరేటర్లపైకి కుక్కలు వదిలిన యజమాని

హైదరాబాద్, నవంబర్ 9 ప్రజావినికిడి: కుటుంబ సమగ్ర సర్వేలో భాగంగా ఇంటింటికి వెళు_న్న సిబ్బందిలో కొందరికి చెదు అనుభవాలు ఎదురవుతున్నాయి. కొందరు ఎన్యూమరేటర్లను ఇండ్లలోకి రాకుండా పలువురు దుర్భాషలాడుతున్నారు. ఐడీ కార్డులు లాక్కొని ఫొటోలు తీసుకుంటున్నారని వాపోతున్నారు. పలు ప్రాంతాల్లో సెక్యూరిటీ సిబ్బంది లోపలికి అనుమతించడం లేదంటున్నారు. ఇక హైదరాబాద్ బంజారాహిల్స్‌లో ఓ ఇంట్లో సర్వేకి వెళ్లిన మహిళా ఎన్యూమరేటర్లపై కుక్కలను వదిలారు. ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న అపురూప, రమ్యశ్రీ.. అరోరా కాలనీలో కుటుంబ వివరాలు నమోదుచేయడానికి ఓ ఇంట్లోకి వెళ్లారు. అయితే వారిని దుర్భాషలాడిన ఇంటి యజమాని, వారిపైకి కుక్కలను వదిలాడు. దీంతో భయాందోళనకు గురైనవారు ఉన్నతాధికారులకు సమాచారం అందించారు. దీనిపై విచారణ జరిపి సదరు యజమానిపై చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు.

..........................................

# మేఘా, రాఘవ కన్‌స్ట్రక్షన్స్‌కు కేకు ముక్కల్లా ప్రాజెక్టులు

## ప్రాజెక్టులో భారీగా అవినీతి
## మాజీ మంత్రి కేటీఆర్ తీవ్ర ఆరోపణలు




హైదరాబాద్, నవంబర్ 9 ప్రజావినికిడి: : నారాయణపేట..కొడంగల్ లిఫ్ట్ పనులు మేఘా, రాఘవ కన్‌స్ట్రక్షన్‌కు అప్పగించడంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ లిఫ్ట్ ద్వారా రేవంత్ రెడ్డి భారీ అవినీతికి పాల్పడుతున్నారని కేటీఆర్ ఆరోపించారు. ఈ ప్రాజెక్టు పనులు మేఘా, రాఘవ కన్‌స్ట్రక్షన్స్‌కు కేకు ముక్కల్లా పంచారు. ఎల్ అండ్ టీ, ఎన్‌సీసీ(నాగార్జున కన్‌స్ట్రక్షన్స్ కంపెనీ) లాంటి కంపెనీలను కాదని ఎక్కువ కోట్ చేసిన మేఘా, రాఘవ కన్‌స్ట్రక్షన్స్‌కు ఎలా కట్టబెడుతారు..? అని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కేటీఆర్ ప్రశ్నించారు. సుంకిశాల ప్రమాదానికి కారణమైన మేఘాను బ్లాక్ లిస్టులో పెట్టాల్సింది పోయి మేఘాకే ఈ ప్రాజెక్టును గిఫ్ట్‌గా ఇచ్చారు. కాంగ్రెస్ ఖజానా నింపుకునేందుకు తెలంగాణను ఏటీఎంగా వాడుతున్నారు. తెలంగాణ రాష్ట్రం ఇబ్బందుల్లో ఉంటే రూ. 4,350 కోట్ల ప్రజాధనాన్ని కొందరికి అప్పగించారు. ఈ అవినీతి ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూనే ఉంటామని కేటీఆర్ తేల్చిచెప్పారు. అయితే మొదట టెక్నికల్ బిడ్స్ తెరిచి నిర్మాణ సంస్థల అర్హతలు, సాంకేతిక అంశాలను అధికారులు పరిశీలించారు. ఎల్ అండ్ టీ, నాగార్జున కన్‌స్ట్రక్షన్స్ కంపెనీ అనర్హతకు గురైనట్లు అధికారులు తెలిపారు. ప్రైస్ బిడ్స్ తెరవగా మిగిలిన రెండు సంస్థలు ఒక్కో ప్యాకేజీ దక్కించుకున్నాయి. మొదటి ప్యాకేజీ కింద రూ. 1,134.62 కోట్ల పనులకు పిలిచిన టెండర్‌కు 3.9 శాతం అధికంగా కోట్ చేసిన రాఘవ కన్‌స్ట్రక్షన్స్ ఎల్–1గా నిలిచింది. 4.85 శాతం అధికంగా కోట్ చేసిన మేఘా ఎల్–2గా నిలిచింది. రెండో ప్యాకేజీ కింద రూ. 1,126.85 కోట్ల పనులకు పిలిచిన టెండర్‌కు 3.95 శాతం అధికంగా కోట్ చేసిన మేఘా ఎల్–1గా, 4.80 శాతం అధికంగా కోట్ చేసిన రాఘవ కన్‌స్ట్రక్షన్స్ ఎల్–2గా నిలిచాయి.

..........................................

# ఇక్కడ మీకేం పని..?

## తెలంగాణ అధికారులను నిలదీసిన ఏపీ అధికారులు



నల్లగొండ, నవంబర్ 9 ప్రజావినికిడి: నాగార్జునసాగర్ డ్యామ్ వద్ద రీడింగ్ విషయంలో ఇరు రాష్ట్రాల అధికారుల మధ్య వివాదం చెలరేగింది. శనివారం ఉదయం సాగర్ కుడి కాలువ వాటర్ లెవల్స్ తీసుకోవడానికి తెలంగాణ అధికారులు వెళ్లారు. దీంతో ఆంధ్ర అధికారులు వారిని అడ్డుకుని.. ఇక్కడ మీకేం పని అంటూ నిలదీశారు. నీటి విడుదలకు సంబంధించిన లెక్కలు చేప్పేది లేదని, రీడింగ్ తీయొద్దంటూ అడ్డుకున్నారు. మీరు ఎవరికైనా చెప్పుకోండని బెదిరింపులకు పాల్పడ్డారు. ఈ నేపథ్యంలో విషయాన్ని తెలంగాణ ఇరిగేషన్ అధికారులకు, కేఆర్ఎంబీ సమాచార గ్రూపులతో పాటు అధికారులకు నాగార్జునసాగర్ డ్యాం నిర్వహణ ఇరిగేషన్ సిబ్బంది సమాచారం అందించారు. దీంతో ఇరు రాష్ట్రాల అధికారులను కేఆర్ఎంబీ అధికారులు సర్దిచెప్పారు. గతేడాది నవంబర్‌లో నాగార్జున సాగర్ డ్యామ్‌పై తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు ఏర్పాడిన విషయం తెలిసిందే. ఇరు రాష్ట్రాల మధ్య జలవివాదం తలెత్తడంతో ఏపీ, తెలంగాణ పోలీసులు డ్యామ్‌పై పెద్దఎత్తున మోహరించారు. డ్యాప్‌పై కంచెలు వేసి ఇరువైపులా భారీగా బలగాలను దించడంతో యుద్ధవాతావరణం నెలకొన్నది. సరిగ్గా ఏడాది తర్వాత మళ్లీ నవంబర్‌లోనే ఇరు రాష్ట్రాల మధ్య వివాదం చెలరేగడం విశేషం.

# హిమాచల్ ప్రదేశ్‌లో సమోసాలపై రాజకీయం



సిమ్లా,, నవంబర్ 9 ప్రజావినికిడి: హిమాచల్ ప్రదేశ్‌లో ప్రస్తుతం సమోసాలపై రాజకీయం జరుగుతున్నది. సీఎం సుఖ్‌విందర్ సింగ్ సుఖ్ పాల్గొన్న సీఐడీ కార్యక్రమంలో ఆయన కోసం ఉంచిన సమోసాలు మాయమయ్యాయి. అవి ఆయన భద్రతా సిబ్బందికి చేరాయి. దీంతో సీఎం కేవలం టీతో సరిపెట్టుకున్నారు. ఈ నేపథ్యంలో సమోసాల మాయం గందరగోళంపై సీఐడీ అంతర్గత దర్యాప్తు చేపట్టింది. కాగా, ఆ రాష్ట్రంలో ప్రతిపక్షమైన బీజేపీ ఈ సమోసా వివాదంపై మండిపడింది. సీఎం కోసం ఉంచిన సమోసాలు కాపాడలేని వారు ప్రజలను ఎలా కాపాడతారని విమర్శించింది. ఈ పరిణామాల నేపథ్యంలో మాజీ సీఎం జైరాం ఠాకూర్ శుక్రవారం బీజేపీ నేతలు, కార్యకర్తలకు సమోసా పార్టీ ఇచ్చారు. సీఎం సుఖ్‌విందర్ సుఖ్‌ను ఎగతాళి చేసేందుకు ఈ అల్పాహార విందు ఏర్పాటు చేశారు. బీజేపీ నేతలు సమోసాలను తింటూ వాటిని ఆస్వాదిస్తూ కబుర్లు చెప్పుకున్న వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది.

Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District - 500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State.
Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613

# 370 పునరుద్ధరణపై కాంగ్రెస్‌కు ఎందుకు ప్రేమ

**- దేశమంతా ఒక్కటిగా ఉండడం ఇష్టం లేని కాంగ్రెస్ - ఎటిఎంలుగా మారిన కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలు -మహారాష్ట్ర ప్రచారంలో ప్రధాని మోడీ విమర్శలు**

నవంబర్ 9 ప్రజావినికిడి:
ఆర్టికల్ 370ని రద్దు చేసినా తిరిగి పునరుద్ధరించాలని కాంగ్రెస్ పట్టుబడు తోందని..అదంటే వారికి ఎందుకు అంత ప్రేమ అని ప్రధాని నరేంద్ర మోదీ ప్రశ్నించారు. దేశమంతా ఒక్కటిగా ఉండడం వారికి ఇష్టం లేదన్నారు. అలాగే కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలను ఎటిఎంలుగా మార్చు కుందని దుయ్యబట్టారు. మహారాష్ట్ర ఎన్నికలుసమీపిస్తుండడంతో ప్రధాని నరేంద్ర మోదీ విస్తృతంగా ప్రచారాల్లో పాల్గొంటున్నారు. ఇందులో భాగంగా నాందేడ్‌లో జరిగిన ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ప్రధాని కాంగ్రెస్ పై విమర్శలు గుప్పించారు. మహారాష్ట్ర ప్రజలు భాజపా, మహాయుతికూటమికి మద్దతుగా ఓట్లు వేయాలని కోరారు. మహాయుతి ప్రభుత్వం మాత్రమే రాష్ట్రంలో వేగవంతమైన పురోగతిని తీసుకొస్తుం దన్నారు. ప్రతిపక్షం మహా వికాస్ అఘాడీ(ఓ÷ఎం) అంటే అవినీతి, వేల కోట్ల రూపాయల కుంభకోణాలకు కేంద్రమని ఆ కూటమి అధికారంలోకి వస్తే రాష్ట్ర భవిష్యత్తు కుంటుపడుతుందని హెచ్చరించారు.
కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఎన్నికల ర్యాలీల్లో ప్రదర్శించే రాజ్యాంగం అసలైనది కాదని..నకిలీదని మోదీ పేర్కొన్నారు. ఎరుపు రంగు అట్టవేసి ఉన్న ఖాళీ పేజీల పుస్తకాన్ని చూపిస్తూ..రాజ్యంగం అని ప్రచారం చేస్తూ రాజ్యాంగాన్ని అవమానిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. డా.అంబేద్కర్‌పై కాంగ్రెస్‌కు ఉన్న నిర్లక్ష్యానికి, ద్వేషానికి ఇది నిదర్శనమని మోదీ అన్నారు. అభివృద్ధి చెందిన దేశాల వరుసలో భారత్‌ను నిలబెట్టడానికి భాజపా, దాని మిత్రపక్షాలు కృషి చేస్తున్నాయని..ఇది దేశ ప్రజలకు తెలుసని అందుకే అన్ని రాష్ట్రాల ప్రజలు భాజపా, ఎన్డీఏ ప్రభుత్వాలకు మద్దతిస్తున్నారని తెలిపారు. హరియాణా ఎన్నికల్లో జరిగిందే మహారాష్ట్రలోనూ పునరావృతం అవుతుందని మోదీ పేర్కొన్నారు. తాము అధికారం లోకి వస్తే మహిళా సాధికారతే లక్ష్యంగా



మరిన్ని పథకాలు తీసుకువస్తామని హామీ ఇచ్చారు. 288 శాసనసభ స్థానాలు కలిగిన మహారాష్ట్రలో నవంబరు 20న ఒకేవిడతలో పోలింగ్ జరగనుంది. నవంబరు 23న ఫలితాలను ప్రకటించనున్నారు. ఏ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడినా ఆ రాష్ట్రం పార్టీ 'షాహీ పరివార్'కు ఎటిఎంగా మారుతుంటుందని ప్రధాని నరేంద్ర మోడీ శనివారం ఆరోపించారు. ఈ నెల 20 నాటి మహారాష్ట్ర శాసనసభ ఎన్నికలకు సంబంధించి అకోలాలో ఒక ప్రచారం ర్యాలీలో ప్రధాని మోడీ ప్రసంగిస్తూ, రాష్టాన్ని కాంగ్రెస్ ఎటిఎం కానివ్వబోమని స్పష్టం చేశారు. ఎన్నికల్లో గెలుపు కోసం కాంగ్రెస్ అంత ఎక్కువగా అవినీతికి పాల్పడుతున్నప్పుడు అధికారంలో ఉంటే ఆ పార్టీ ఎంత అవినీతిమయంగా ఉంటుందో ఎవరైనా ఊహించుకోవచ్చునని ప్రధాని అన్నారు. 'కాంగ్రెస్ ఎక్కడ ప్రభుత్వం ఏర్పాటు చేసినా ఆ రాష్ట్రం పార్టీ షాహి పరివార్‌కు ఎటిఎంగా మారిపోతుంది. మహారాష్ట్ర ఎన్నికల కోసం కర్నాటకలోని మద్యం వ్యాపారుల నుంచి రూ. 700 కోట్లు బలవంతంగా వసూలు చేశారు. తెలంగాణ, హిమాచల్ ప్రదేశ్ కూడా ఆ షాహీ పరివార్ ఎటిఎంలుగా మారాయని మోడీ ఆరోపించారు. మహాయుతి మహిళల భద్రత, ఉద్యోగావకాశాలు, లడ్కీ బహిన్ యోజన విస్తరణపై దృష్టి కేంద్రీకరిస్తుండగా, కాంగ్రెస్, శివసేన (యుబిటి), శరద్ పవార్‌కు చెందిన ఎన్‌సిపి (ఎస్‌పి)తో కూడిన మహా వికాస్ అఘాడి (ఎంవిఎ) 'అవినీతి పత్రం'తో వచ్చిందని ఆయన పేర్కొన్నారు. 'ఎంవిఎ అంటే అవినీతి, టోకెన్ డబ్బు, బదలీ నియామక వ్యాపారం అనేదని మొత్తం దేశానికి తెలుసు' అని ఆయన విమర్శించారు. కాంగ్రెస్‌ను ప్రధాని మరింతగా తూర్పారపడుతూ, పార్టీ షాహీ పరివార్ ఎన్నడైనా బాబాసాహెబ్ అంబేద్కర్ 'పంచ్‌తీర్థ్'ను సందర్శించారా అని తాను సవాల్ చేస్తున్నానని చెప్పారు. మధ్య ప్రదేశ్‌లోని మ్హౌలోని అంబేద్కర్ జన్మస్థలం, యుకెలో ఆయన చదువుకున్నప్పుడు లండన్‌లో ఆయన బస చేసిన ప్రదేశం, నాగ్‌పూర్‌లో ఆయన బౌద్ధమతం స్వీకరించిన దీక్ష భూమి, ఢిల్లీలోని ఆయన 'మహాపరినిర్వాణ్ స్థల్', ముంబయిలోని 'చైత్య భూమి'ని ఉద్దేశించి మోడీ 'పంచ్‌తీర్థ్' పదం ప్రస్తావించారు. 'బాబాసాహెబ్ దళితుడు కనుక, రాజ్యాంగం రూపకల్పన ఘనత ఆయనకు దక్కినందున ఆయనను వారు ద్వేషిస్తారు. బాబాసాహెబ్ నాకు, బిజెపి, నా ప్రభుత్వానికి ఒక స్ఫూర్తిదాత. ఆయన వారసత్వ సంపదకు సంబంధించిన ప్రదేశాలను మా ప్రభుత్వం అభివృద్ధి చేసింది. మా యుపిఐకి భీమ్ యుపిఐ అని నామకరణం చేశాను' అని మోడీ తెలియజేశారు. కులాలు, మతాలను పరస్పరం వైరి వర్గాలుగా మార్చడం, దళితులు, వెనుకబడిన వర్గాలు సమైక్యం కాకుండా నిరోధించడం కాంగ్రెస్ గేమ్ ఎ÷-లాన్ అని, అయితే, 'ఏక్ హై తో సేఫ్ హై' అనే మంత్రాన్ని అనుసరించి హర్యానా ప్రజలు ఆ కుట్రను భగ్నం చేశారని మోడీ అన్నారు. దేశం దుర్బలంగా ఉంటేనే తాను పటిష్ఠం కాగలనని కాంగ్రెస్‌కు తెలుసు అని ఆయన పేర్కొన్నారు. గడచిన రెండు విడతలలో తన ప్రభుత్వం నాలుగు కోట్ల మందిపేద ప్రజలకు ఇళ్లు సమకూర్చగలిగిందని, మరి మూడు కోట్ల ఇళ్లు నిర్మించనున్నదని మోడీ తెలిపారు, తన మూడవ విడతలో మహారాష్ట్రలోని వాధవాన్ రేవుతో సహా అనేక లక్షల కోట్ల రూపాయల ప్రాజెక్టుల నిర్మాణం జరుగుతోందని, అది పూర్తి అయితే దేశంలోనే అతి పెద్దది అవుతుందని ప్రధాని మోడీ చెప్పారు.
-------------------

# భవిష్యత్ అంతా టూరిజందే

**-రాష్ట్ర చరిత్రలో తొలిసారి సీ ప్లేన్ ప్రారంభించిన సిఎం చంద్రబాబు.!**
**-మార్చి నుంచి పర్యాటకులకు సీప్లేన్ అందుబాటులోకి తెస్తాం.**
**-పర్యాటక రంగానికి ఇండస్ట్రీ హోదా ఇచ్చాం.**
**-శ్రీశైలం మాస్టర్ ప్లాన్ కొరకు మంత్రుల మాస్టర్ తో కమిటీ.**
**-శ్రీశైలం ప్రెస్ మీట్ లో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు.**



విజయవాడ నవంబర్ 9 ప్రజావినికిడి:
భవిష్యత్ అంతా పర్యాటకానిదే అని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. భవిష్యత్‌లో ఏ యిజం ఉండదని, టూరిజం ఒక్కటే ఉంటుందని పేర్కొన్నారు. దేశంలో తొలిసారి 'సీ ప్లేన్ సర్వీస్ లను నేడు విజయవాడ పున్నమిఘాట్ లో లాంచనంగా ప్రారంభించారు.. అనంతరం విజయవాడలోని పున్నమిఘాట్ నుంచి శ్రీశైలం వరకు సీఎం చంద్రబాబు, పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు, పలువురు కేంద్ర, రాష్ట్రప్రభుత్వ అధికారులు ఈ సీ ప్లేన్ ఇందులో ప్రయాణించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో చంద్రబాబు మాట్లాడుతూ, తక్కువ సమయంలోనే అత్యున్నత స్థానానికి ఎదిగిన వ్యక్తి రామ్మోహన్ నాయుడు అని కేంద్ర మంత్రివర్గంలో అత్యంత యువకుడాయన అని కొనియాడారు. సివిల్ ఏవియేషన్ ను అద్భుతంగా నడిపిస్తున్నారని ప్రశంసించారు.
వెంటిలేటర్ పై ఉన్న రాష్ట్రానికి ప్రజలు ఆక్సీజన్ ఇచ్చారని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. విధ్వంసమైన వ్యవస్థను గాడిలో పెడుతున్నామని వ్యాఖ్యానించారు. ఇంతకాలం ఏపీని చూసి అవహేళన చేశారని అన్నారు. తమ ప్రభుత్వంలో ఏపీకి మళ్లీ నంబర్ వన్ బ్రాండ్ తీసుకువస్తామని చెప్పారు. ఏపీలో ప్రజలు గెలిచారని, రాష్ట్రాన్ని నిలబెట్టారని అన్నారు. ప్రభుత్వ విధానాలు చాలా ముఖ్యమని, ప్రభుత్వం నిర్ణయాల వల్ల భావి తరాలకు భవిష్యత్ ఉంటుందన్నారు.%తాను 20 ఏళ్ల క్రితమే ఐటీ గురించి ప్రస్తావిస్తే ఐటీ తిండి పెడుతుందా అని ఎద్దేవా చేశారని అన్నారు. కానీ ఆ రోజు వేసిన ఫౌండేషన్ వల్లనే తెలుగు వాళ్లు అమెరికాలో ఐటీలో పనిచేస్తున్నారని చెప్పారు. అమెరికాలో పర్ కాపిటాలో కూడా భారతీయులే ముందున్నారని అన్నారు. ఏపీ నుండి వెళ్లినవాళ్లు లక్షా ఇరవై వేలు సంపాదిస్తున్నారని అన్నారు. అమెరికాలో ఉన్నా విజయవాడలో ఉన్నా ఆదాయం పెంచేందుకు ప్రయత్నించాన్నారు. ఏపీలో పుట్టిన వాళ్లు ఇక్కడ రాణించరు కానీ పక్క రాష్ట్రాల్లో, ఇతర ప్రాంతాల్లో రాణిస్తారని ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలోనే వనరులు ఉన్నాయని, సౌకర్యాలు కల్పిస్తామని చెప్పారు.విజయవాడను హైదరాబాద్ కు దీటుగా అభివృద్ధి చేస్తామన్నారు. మోడీ కూడా సీప్లేన్ లు ప్రమోట్ చేయడానికి ముందుకు వచ్చారన్నారు. సీప్లేన్ లకు ఎయిర్ పోర్టు కూడా అవసరం లేదని అన్నారు. రాబోయే రోజుల్లో సీప్లేన్ తో ఎక్కడికైనా ప్రయాణం చేసే అవకాశం వస్తుందన్నారు. సీప్లేన్ ద్వారా ఏర్పాటు చేసుకోవచ్చన్నారు. ఏమైనా సమస్య వస్తే యువత భయపడిపోవద్దని క్షుణ్ణంగా ఆలోచించి నిర్ణయం తీసుకోవాలన్నారు. రాబోయే రోజుల్లో డ్రోన్ల ద్వారా మందులు పిచికారీ చేసేలా ప్రణాళిక సిద్ధం చేస్తున్నామన్నారు. యువత హార్డ్ వర్క్ కాకుండా స్మార్ట్ వర్క్ చేయాలని సూచించారు.



# ఆరు మొబైల్ ఫోన్లు రికవరీ.. బాధితులకు అందజేత

**- పోగొట్టుకున్న మొబైల్ ఫోన్లు అందజేత - ఎస్ఐ చలికంటి నరేష్**






**గరిడేపల్లి నవంబర్ 9 ప్రజావినికిడి:**
మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన మొబైల్ ఫోన్లు వాడుతున్న వినియోగదారులు తమ మొబైల్ ఫోన్లు పోగొట్టుకోవడంతో బాధిత వినియోగదారులు స్థానిక పోలీస్ స్టేషన్లో దరఖాస్తు చేసుకోగా అట్టి దరఖాస్తులను సీఐ ఆర్ పోర్టల్ లో అప్లోడ్ చేసి మొబైల్ ఫోన్లను ట్రేస్ చేసి బాధిత వినియోగదారులకు శనివారం స్థానిక ఎస్ఐ చలికంటి నరేష్ అందజేశారు.

# డ్రగ్స్ పై ఉక్కుపాదం మోపాల్సిందే

**డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్..**
**గంజాయి, డ్రగ్స్, నేరాలు అరికట్టాల్సిందే**
**గత ప్రభుత్వ నుంచి వారసత్వంగా కూటమి ప్రభుత్వానికి..**
**_ ప్రత్యేక దృష్టి పెట్టాలంటూ అమిత్ షాకు పవన్ ట్వీట్**



అమరావతి నవంబర్ 9 ప్రజావినికిడి:
'రాష్ట్రంలో డ్రగ్స్ పెనుముప్పుగా మారిందని అన్నారు ఏపీ డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్.. గత ప్రభుత్వం నుంచి మన ఎన్డీఏ ప్రభుత్వానికి డ్రగ్స్ మాఫియా, గంజాయి సాగు, సంబంధిత నేర కార్యకలాపాలను వారసత్వంగా సక్రమించాయని అన్నారు.. ఈ నేర సంస్కృతిని, డ్రగ్స్ మాఫీయాను కూకటి వేళ్లతో పెకలించి వేయాలని కోరారు.. ఈ మేరకు ఆయన నేడు ఎక్స్ లో ట్విట్ చేస్తూ కేంద్ర హెూం మంత్రి అమిత్ షాని టాగ్ చేశారు..కొంతకాలం క్రితం, విశాఖపట్నం పోర్టులో కొకైన్ షిప్‌మెంట్‌ను స్వాధీనం చేసుకోవడం సంచలనం కలిగిందన్నారు. అలాగే దేశంలోని ఇతర చోట్ల పట్టుబడిన డ్రగ్స్‌కు విజయవాడలోని ఒక వ్యాపార సంస్థతో సంబంధాలు ఉన్నాయని పవన్ పేర్కొన్నారు. ఇది గత పాలనలో డ్రగ్ మాఫియా బాగా అభివృద్ధి చెందిందని చూపిస్తుందన్నారు పవన్.. ఈ నేరగాళ్లను కట్టడి చేసేందుకు సమగ్ర కార్యాచరణ ప్రణాళిక అవసరమనే అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్.. అలాగే డ్రగ్స్ మాఫియాను అరికట్టేందుకు ప్రత్యేక దృష్టి సారించాలని కేంద్ర హెూంమంత్రి అమిత్ షా ను కోరారు.కాగా, ఆంధ్రప్రదేశ్ లో కూటమి ప్రభుత్వం డ్రగ్స్‌తో పాటు గంజాయి కట్టడానికి కఠిన చర్యలు తీసుకుంటున్న విషయం విదితమే.. గంజాయి, మాదకద్రవ్యాలపై ఉక్కుపాదం మోపేందుకు వీలుగా రాష్ట్రస్థాయిలో యాంటీ నార్కొటిక్ టాస్క్‌ఫోర్స్ (ఏఎన్‌టీఎఫ్), జిల్లాకొకటి చొప్పున మొత్తం 26 నార్కొటిక్స్ కంట్రోల్ సెల్స్ ఏర్పాటుకు మంత్రివర్గం ఉపసంఘం ఆమోదం తెలిపింది. డీజీపీ పర్యవేక్షణలో ఐజీ స్థాయి అధికారి నేతృత్వంలో ఏఎన్‌టీఎఫ్ ఏర్పాటుచేయాలని నిర్ణయం తీసుకున్నారు.. ఇక, మరోసారి డిప్యూటీ సీఎం డ్రగ్స్‌పై ట్వీట్ చేసిన నేపథ్యంలో కూటమి ప్రభుత్వం.. తర్వాత డ్రగ్స్, గంజాయి కట్టడిపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు వెల్లడవుతున్నది.

# చాగంటి కోటేశ్వరరావుకు కీలక పదవి...

**నైతిక విలువల సలహాదారుగా చాగంటి నియామకం**



అమరావతినవంబర్ 9 ప్రజావినికిడి:
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైతిక విలువల సలహాదారుగా ప్రముఖ ప్రవచనకర్త చాగంటి కోటేశ్వరరావును కూటమి ప్రభుత్వం నియమించింది. నామినేటెడ్ పదవుల నియామకానికి సంబంధించిన జాబితాను ప్రభుత్వం నేడు విడుదల చేసింది. చాగంటిని నైతిక విలువల సలహాదారుగా నియమించారుఅసెంబ్లీ ఎన్నికల్లో టీడీపీ, జనసేన, బీజేపీ కూటమిగా పోటీ చేసిన విషయం తెలిసిందే. పొత్తులో భాగంగా పలు నియోజకవర్గాల్లో అభ్యర్థులను సర్దుబాటు చేశారు. దీంతో పలువురు ఆశావహులకు టికెట్ దక్కలేదు. అప్పుడు టికెట్ దక్కని నేతలకు ప్రస్తుతం నామినేటెడ్ పోస్టులలో ప్రభుత్వం ప్రాధాన్యమిస్తోంది. నామినేటెడ్ పోస్టులకు సంబంధించిన నియామకపు ఉత్తర్వులతో జీవో విడుదల చేసింది.

# వచ్చే ఏడాదికి సెలవులు ప్రకటించిన ప్రభుత్వం

హైదరాబాద్, నవంబర్ 9 ప్రజావినికిడి:
తెలంగాణ ప్రభుత్వం 2025 ఏడాదికి గాను సాధారణ, ఐచ్ఛిక సెలవుల (ఆప్షనల్ హాలిడేస్) జాబితాను ఖరారు చేసింది. మొత్తం 27 సాధారణ సెలవులు, 23 ఐచ్ఛిక సెలవులు ప్రకటించింది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. కొత్త ఏడాది సందర్భంగా జనవరి 1న ప్రభుత్వం సెలవును ప్రకటించింది. ఇందుకు బదులుగా ఫిబ్రవరి 10న రెండో శనివారాన్ని పనిదినంగా ఉత్తర్వుల్లో పేర్కొంది.

# జైలర్ దర్శకుడితో ఎన్టీఆర్ మూవీ..?



దేవరతో హిట్ అందుకున్న అగ్ర కథానాయకుడు ఎన్టీఆర్ ప్రస్తుతం వరుస సినిమాలకు ఒకే చేస్తున్న విషయం తెలిసిందే. ఇప్పటికే వార్ 2 సినిమాలో నటిస్తున్న తారక్ ఈ చిత్రం అనంతరం కేజీఎఫ్, సలార్ చిత్రాల దర్శకుడు ప్రశాంత్ నీల్‌తో మూవీ చేయబోతున్నాడు. ఈ చిత్రం డిసెంబర్‌లో షూటింగ్ ప్రారంభించనుంది. దీని తర్వాత మళ్లీ దేవర పార్ట్ 2 మొదలు పెట్టబోతున్నాడు తారక్. అయితే ఈ సినిమాలు లైన్‌లో ఉండగానే మరో క్రేజీ దర్శకుడితో తారక్ చేతులు కలపబోతున్నట్లు తెలుస్తుంది. హిట్లు లేక సతమవుతున్నా తమిళ సూపర్ స్టార్ రజనీకాంత్‌కు జైలర్ వంటి బ్లాక్ బస్టర్‌ను అందించిన దర్శకుడు నెల్సన్ దిలిప్‌కుమార్‌తో తారక్ నెక్ట్స్ ప్రాజెక్ట్ చేయబోతున్నట్లు సౌత్ ఇండస్ట్రీలో టాక్ వినిపిస్తుంది. జైలర్ వంటి సూపర్ హిట్ తర్వాత నెల్సన్ ఏ ప్రాజెక్ట్ పట్టాలెక్కించలేదు. రీసెంట్‌గా ఆయన నిర్మాతగా కవిన్ హీరోగా బ్లడీ బెగ్గర్ అనే సినిమా ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఈ సినిమా అనంతరం జైలర్ 2 సీక్వెల్ తెరకెక్కించేపనిలో ఉన్నాడు నెల్సన్. అయితే ఈ ప్రాజెక్ట్ అనంతరం నెల్సన్ తారక్ కోసం ఒక కథను రెడీ చేసినట్లు తెలుస్తుంది. కాగా దీనిపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది.

# ప్రభాస్ లుక్ లీక్.. 'కన్నప్ప' టీమ్ నుంచి విజ్ఞప్తి

**మంచు విష్ణు, ముకేశ్ కుమార్ సింగ్ కాంబోలో కన్నప్ప**

**ఇతర కీలక పాత్రల్లో భారీ తారాగణం**

**తాజాగా మూవీ నుంచి లీకైన ప్రభాస్ లుక్**




మంచు విష్ణు, ముకేశ్ కుమార్ సింగ్ కాంబోలో తెరకెక్కుతున్న భారీ చిత్రం కన్నప్ప. ఈ సినిమాలో మోహన్ లాల్, మోహన్ బాబు, శివరాజ్ కుమార్, ప్రభాస్, నయనతారతో పాటు పలువురు స్టార్స్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. ప్రస్తుతం ఈ మూవీ షూటింగ్ దశలో ఉంది. అయితే, ఈ చిత్రం నుంచి తాజాగా ప్రభాస్ లుక్ లీకైంది. దీనిపై చిత్ర బృందం స్పందించింది. ఆ ఫొటోను లీక్ చేసిన వారిని కనిపెడితే.. రూ.5లక్షలు బహుమానం ఇస్తామని పేర్కొంది. ఈ మేరకు సోషల్ మీడియా వేదికగా ఓ లేఖను విడుదల చేసింది. "ప్రభాస్ అభిమానులతో పాటు, మిగిలిన హీరోల ఫ్యాన్స్‌ను కోరుతుంది ఏమంటే.. కన్నప్ప కోసం గత ఎనిమిదేళ్లుగా మేము మా ప్రాణాలు పణంగా పెట్టి పనిచేస్తున్నాం. రెండు సంవత్సరాల నుంచి ఈ ప్రాజెక్ట్ పనులు జరుగుతున్నాయి. ఇలాంటి సమయంలో 'కన్నప్ప' నుంచి ఓ ఫొటో అనధికారికంగా లీక్ అయినందుకు చాలా బాధపడుతున్నాం. ఈ లీక్ మా కష్టాన్ని మాత్రమే కాకుండా, ఈ ప్రాజెక్ట్ కోసం నిరంతరం కృషి చేస్తున్న రెండు వేల మంది వీఎఫ్ఎక్స్ కళాకారుల జీవితాలను కూడా ప్రభావితం చేస్తోంది. ఈ ఫొటో లీక్ ఎలా జరిగింది అనేది కనుగొనేందుకు మేము పోలీస్ కేసు పెడుతున్నాం. దయచేసి ఈ ఫొటోను ఎవరూ షేర్ చేయొద్దని మనవి. దీన్ని షేర్ చేసిన వారు చట్టపరమైన చర్యలు ఎదుర్కోవాల్సి ఉంటుంది. అలాగే ఈ ఫొటోను లీక్ చేసిన వ్యక్తిని కనిపెట్టినవారికి రూ.5 లక్షలు బహుమానంగా ఇస్తాం. మీకు సమాచారం తెలిసిన వెంటనే 24 ఫ్రేమ్స్ ఫ్యాక్టరీ ఎక్స్ (ట్విట్టర్) ఖాతాకు నేరుగా మెసేజ్ పంపండి. ఈ సినిమా స్ఫూర్తిని కాపాడటంలో మాతో చేతులు కలపండి. మీరందరూ మాకు సహకరిస్తారని ఆశిస్తున్నాం" అని లేఖలో పేర్కొంది.

# అందుకే అలాంటి సినిమాలకు దూరంగా ఉంటా : సమంత



టాలీవుడ్ స్టార్ నటి సమంత తాజాగా హిందీ వెబ్‌సిరీస్ 'సిటాడెల్: హనీ బన్నీతో ప్రేక్షకుల ముందుకు వచ్చిన విషయం తెలిసిందే. ఈ సిరీస్ ఈ నెల 7 నుంచి అమెజాన్ ప్రైమ్‌లో స్ట్రీమింగ్ అవుతోంది. ప్రస్తుతం సామ్.. ఈ సిరీస్ ప్రొమోషన్స్‌లో పాల్గొంటోంది. ఈ నేపథ్యంలో తాజాగా ఓ కార్యక్రమంలో పాల్గొన్న సమంత.. సినిమాల్లో మహిళల పాత్ర గురించి మాట్లాడారు. మహిళా పాత్రలకు తక్కువ ప్రాధాన్యం ఇస్తున్నారని, మహిళలకు గుర్తింపు వచ్చేలా చేయడం నటిగా తన బాధ్యత అని అన్నారు. ఆడియన్స్‌ను తక్కువ అంచనా వేయకూడదని.. వారు అన్ని విషయాలను గమనిస్తుంటారని సమంత అన్నారు. అందుకే ఏం చేసినా బాధ్యతగా చేయాల్సి ఉంటుందన్నారు. తాను ఓ విషయానికి ప్రాతినిధ్యం వహిస్తున్నప్పుడు.. దానికి సంబంధించి పూర్తి బాధ్యత తనపై ఉంటుందన్నారు. అందుకే సినిమాల్లో పాత్రను ఎంచుకునే సమయంలో ఆచితూచి అడుగు వేస్తానని తెలిపారు. ఎన్నో విషయాలు గురించి ఆలోచించి నిర్ణయం తీసుకుంటానని చెప్పారు. ప్రస్తుత సమాజంలో మహిళలకు న్యాయమైన ప్రాతినిధ్యం ఉండాలని తాను భావిస్తున్నట్లు చెప్పారు. అందుకే సినిమాల్లో రెండు, మూడు సన్నివేశాలకే పరిమితమయ్యే పాత్రలకు తాను దూరంగా ఉంటానని స్పష్టం చేశారు. యాడ్స్ విషయంలోనూ ఆలోచించి నిర్ణయం తీసుకుంటానని సామ్ చెప్పుకొచ్చారు. ఇక ఇదే కార్యక్రమంలో 'సిటాడెల్: హనీ బన్నీ'లో తన పాత్ర గురించి కూడా సామ్ మాట్లాడారు. ఈ సిరీస్‌లో నటించడం తనకు సవాల్‌గా అనిపించిందన్నారు. ఇందులో తన పాత్ర హీరోకు సమానమైనదని.. యాక్షన్ సన్నివేశాల్లోనూ హీరోతో సమానంగా చేసినట్లు చెప్పుకొచ్చారు. అయితే, ఇలాంటి అవకాశాలు అరుదుగా వస్తుంటాయన్నారు. అందుకోసం నటీనటులు చాలా మంది ఎదురుచూస్తుంటారని చెప్పారు. కానీ తనకు ఇలాంటి అవకాశాలు ఎన్నో వచ్చినప్పటికీ అందులో సెలక్టివ్‌గానే వెళ్తున్నట్లు సామ్ తెలిపారు. సమంత ప్రధాన పాత్రలో నటించిన స్పై యాక్షన్ సిరీస్ ' 'సిటాడెల్: హనీ బన్నీ'. ఇందులో వరుణ్ ధావన్ కథానాయకుడిగా నటించారు. 'ది ఫ్యామిలీ మ్యాన్', 'ఫర్జీ' లాంటి విజయవంతమైన సిరీస్‌లను అందించిన రాజ్ అండ్ డీకే ఈ వెబ్ సిరీస్‌కు దర్శకత్వం వహించారు. ప్రియాంక చోప్రా నటించిన హాలీవుడ్ బ్లాక్ బస్టర్ వెబ్ సిరీస్ 'సిటాడెల్'కు రీమేక్‌గా ఈ సిరీస్‌ను తెరకెక్కించారు. ఈ సిరీస్‌లో కే కే మీనన్, సిమ్రాన్, సాకిబ్ సలీమ్, సికందర్ ఖేర్, సోహమ్ మజుందార్, శివన్‌కిత్ పరిహార్ మరియు కష్వీ మజ్ముందర్ తదితరులు ఇందులో కీలక పాత్రల్లో నటించారు.

# శ్రీవారిని దర్శించకున్న హీరో నిఖిల్



కలియుగ దైవం తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని టాలీవుడ్ యాక్టర్ నిఖిల్ సిద్ధార్థ దర్శించుకున్నారు. తన భార్య, మామ, చీరాల ఎమ్మెల్యే కొండయ్యతో కలిసి శనివారం ఉదయం వీఐపీ విరామ దర్శన సమయంలో స్వామివారి సేవలో పాల్గొన్నారు. దర్శనానంతరం వీరికి రంగనాయకుల మండపంలో పండితులు ఆశీర్వచనం చేశారు. అనంతరం స్వామివారి చిత్రపటం, తీర్థప్రసాదాలు అందజేశారు.

కాగా, నిఖిల్ నటించిన తాజా చిత్రం 'అప్పుడో ఇప్పుడో ఎప్పుడో' . స్వామిరారా ఫేం సుధీర్ వర్మ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రం నవంబర్ 8న థియేటర్లలో గ్రాండ్‌గా విడుదలైంది. ఈ చిత్రాన్ని శ్రీ వెంకటేశ్వర సినీ చిత్ర ప్రొడక్షన్స్ బ్యానర్‌పై బివిఎస్‌ఎన్ ప్రసాద్ నిర్మించారు.

# "నన్నెవడూ అంచనా వేయలేడు"...

## రామ్ చరణ్ 'గేమ్ చేంజర్' టీజర్ రిలీజ్

## రామ్ చరణ్, శంకర్ కలయికలో గేమ్ చేంజర్

## - లక్నోలో టీజర్ రిలీజ్ ఈవెంట్ - హాజరైన చిత్ర యూనిట్




గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ ఫ్యాన్స్ కు నేడు సరైన ట్రీట్ లభించింది. రామ్ చరణ్, శంకర్ కలయికలో రూపుదిద్దుకుంటున్న 'గేమ్ చేంజర్' చిత్రం నుంచి నేడు టీజర్ రిలీజ్ చేశారు. యూపీ రాజధాని లక్నో సిటీలో జరిగిన భారీ ఈవెంట్ లో 'గేమ్ చేంజర్' టీజర్ ను రామ్ చరణ్, ఇతర యూనిట్ సభ్యులు ఆవిష్కరించారు. నిన్ననే టీజర్ ప్రోమో రిలీజ్ చేసి అభిమానులను ఉత్సాహపరిచిన మేకర్స్... నేడు టీజర్ రిలీజ్ చేసి వారిని మరింత సంతోషపెట్టారు.

"బేసిక్ గా రామ్ అంత మంచోడు ఇంకొకడు లేడు... కానీ, వాడికి కోపం వస్తే... వాడంత చెడ్డోడు ఇంకొకడు ఉండడు" అనే పంచ్ డైలాగ్ తో టీజర్ ప్రారంభమవుతుంది. ఎటు చూసినా భారీతనం, కనుల విందు చేసే విజువల్స్, అదిరిపోయే స్టంట్స్, థ్రిల్స్... ఇలా 'గేమ్ చేంజర్' టీజర్ ను మేకర్స్ ఓ పవర్ ప్యాక్ లా నింపేశారు. "అయాం అన్ ప్రెడిక్టబుల్" అంటూ రామ్ చరణ్ టీజింగ్ గా చెప్పే డైలాగ్ తో టీజర్ ఎండ్ అవుతుంది. మొత్తమ్మీద ఇదొక ఎన్నికల కథాంశంతో తెరకెక్కిన చిత్రం అని అర్థమవుతోంది. ఇందులో రామ్ చరణ్ సరసన కియారా అద్వానీ కథానాయిక కాగా... అంజలి, సముద్రఖని, ఎస్ జె సూర్య, శ్రీకాంత్, సునీల్ తదితరులు కీలకపాత్రలు పోషించారు. తమన్ సంగీతం అందించాడు. దిల్ రాజు పర్యవేక్షణలో రాజు, శిరీష్ నిర్మాతలుగా శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్, జీ స్టూడియోస్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నాయి. వచ్చే ఏడాది జనవరి 10న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది.

# టోన్డ్ బాడీతో గుబులు రేపుతున్న పూజా



అందానికి అందం, అద్భుత నటప్రతిభతో మెప్పించిన నటి పూజా హెగ్డే. ఏడెనిమిదేళ్ల పాటు కెరీర్ కోసం పాకులాడిన పూజా అటుపై అనూహ్యంగా బ్యాక్ టు బ్యాక్ విజయాలతో స్టార్ హీరోయిన్ గా ఎదిగింది. టాలీవుడ్ అగ్ర హీరోలందరి సరసనా ఈ భామ నటించింది. తెలుగులో వరుణ్ తేజ్ సినిమాతో ఆరంగేట్రం చేసిన ఈ బ్యూటీ బాలీవుడ్ లో హృతిక్ సరసన మొహంజోదారో చిత్రంలో నటించింది. అటుపూ పూజా జర్నీ ఆసక్తికరం. ఈ బ్యూటీ ఇటీవల సౌత్ తో పాటు బాలీవుడ్ లోను నటిస్తూ బిజీగా ఉంది. మరోవైపు సోషల్ మీడియాల్లో భారీగా ఫాలోవర్స్ అనుసరిస్తున్నారు. ఇంతలోనే తాజా ఇన్‌స్టాగ్రామ్ పోస్ట్‌లో అగ్గి రాజేసే ఫోటోషూట్ ని షేర్ చేసింది. ఈ కొత్త లుక్ లో పూజా టోన్డ్ బాడీ గుబులు రేపుతోంది. ఎంపిక చేసుకున్న టాప్ అంతే అందంగా కుదిరింది. తన బేసిక్ టాప్‌ని అవిషి దయాల్ కల్రా ఫ్యాషన్ లేబుల్ %ూణఖ% నుండి ఎంపిక చేయగా, కస్టమ్ బ్లాక్ బెలూన్ ప్యాంట్ ని దీనికి జోడించింది. ఈ ఫిగర్-హగ్గింగ్ టాప్ ఓవర్‌సైజ్డ్ ప్యాంట్ అంతే ప్రత్యేకంగా కుదిరింది. ఓవరాల్ గా ఈ లుక్ క్లాస్సీ అనొచ్చు. పూజా హెగ్డే తన ఆన్ ఫ్లీక్ ఫ్యాషన్ ఎంపికలతో మనల్ని ఆశ్చర్యపరచడంలో ఎప్పుడూ విఫలం కాదు. మరొక లుక్‌లో, సుప్రియా ముంజాల్ లేబుల్ నుండి పసుపు రంగు బాడీకాన్ దుస్తులలో కనిపించింది. పసుపు రంగు బాడీకాన్ నెక్‌లైన్ థై స్లిట్ లుక్ తో మతులు చెడగొట్టింది. భారతీయ ట్రెడిషన్ లేదా పాశ్చాత్య రూపంలో కనిపించినా.. పూజా హెగ్డే ఎలాంటి స్టైల్ స్టేట్ మెంట్‌కి అయినా సరిగ్గా సరిపోయే అందం. కెరీర్ మ్యాటర్ కి వస్తే.. పూజా హెగ్డే ప్రస్తుతం తెలుగు, తమిళంలో నటిస్తూనే హిందీ చిత్రసీమలో క్రేజీగా అవకాశాలు అందుకుంటోంది. ఇటీవల షాహిద్, వరుణ్ ధావన్ లాంటి స్టార్ల సరసన అవకాశం దక్కించుకుంది. షాహిద్ కపూర్‌తో కలిసి నటించిన దేవా లాంటి యాక్షన్ థ్రిల్లర్‌లో పూజా హెగ్డే కనిపించనుంది. అంతే కాకుండా దళపతి విజయ్ రాజకీయాల్లోకి రాకముందు ప్రకటించిన దళపతి 69, అలాగే సూర్య 44 వంటి ప్రతిష్టాత్మక పాన్ ఇండియా ప్రాజెక్టులలో కూడా కనిపిస్తుంది.

Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District - 500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State.
Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613